

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 25.0




చించినాడ వంతెన

ఈ వంతెనకు.. ఏమైంది ?

చించినాడ-దిండి బ్రిడ్జి ధ్వంసం వెనుక కారణాలు ఏమిటి ?

ఉమ్మడి గోదావరి జిల్లాలను కలిపే చించినాడ బ్రిడ్జికి ఏమైంది ? అధికారులు చెబుతున్నట్లు గడ్డర్లు, బేరింగ్‌లు ధ్వంసం కావడానికి కారణాలు ఏమిటి ? పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి ? ఈ వంతెన తిరిగి ఎప్పటి నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది ? ఇవే ఇప్పుడు అందరిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

(నరసాపురం-ఆంధ్రజ్యోతి)

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ, కోనసీమ జిల్లా దిండి మధ్య వశిష్ఠ గోదావరిపై రూ.150 కోట్లతో వంతెన నిర్మాణానికి 1995లో శంకుస్థాపన చేశారు. రెండున్నర కిలోమీటర్ల మేర ఈ ప్రీ స్ట్రెస్ కాంక్రీట్ వంతెన(పీఎస్‌సీ బిడ్జి)ని 2001 నాటికి పూర్తిచేశారు. దీనిని భీమవరం ఆర్‌అండ్‌బీ స్పెషల్ డివిజన్ నిర్మించింది. ఈ బ్రిడ్జి ఏర్పాటుతో గోదావరిని దాటేందుకు ప్రత్యక్ష కనెక్టవిటీ రోడ్డు ఏర్పడింది. రెండు జిల్లాల మధ్య రవాణా అభివృద్ధి జరిగింది. మార్కెట్ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్ మెరుగుపడింది. విద్యార్థులు, ఉద్యోగులకు రోజూ రాకపోకలకు సదుపాయం ఏర్పడింది.

216 హైవేతో ట్రాఫిక్ రద్దీ

ఆర్‌అండ్‌బీ నుంచి నేషనల్ హైవేకు ఈ వంతెన బదిలీ కావడం, కత్తిపూడి-ఒంగోలు సాగరమాల 216 జాతీయ రహదారి అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగింది. రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ ప్రభుత్వం 216 జాతీయ రహదారి నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది. బ్రిటిష్ హయాంలో ప్రతిపాదనలో ఉన్న కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు సుమారు 250 కిలోమీటర్ల మేర తీర ప్రాంత వెంబడి జాతీయ రహదారిని విస్తరించింది. రూ.3 వేల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 2023లో పూర్తి చేశారు. జిల్లాలో చించినాడ నుంచి లోసరి వరకు 51 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించారు. గతంలో ఒంగోలు నుంచి విశాఖ వెళ్లడానికి విజయవాడ మీదు ఒక్కటే మార్గంగా ఉండేది. ఈ రహదారి పూర్తి కావడంతో కోల్‌కతా, ఒడిశా, విశాఖ నుంచి వచ్చే వాహనాలన్నీ కత్తిపూడి మీదుగా ఈ మార్గంలో ఒంగోలు వెళుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ లేకపోవడం, చెక్ పోస్టులు తక్కువగా ఉండడం, కొత్త రహదారిపై వాహనాదారులు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. ఈ కారణంగా ఈ మార్గంలో రేయింబవళ్లు ట్రాఫిక్ రద్దీ అంచనా కంటే భారీగా పెరిగింది. వాహనాల రద్దీ పెరగడంతో ఆ ప్రభావం వంతెనపై పడింది. ఈ బ్రిడ్జి మరమ్మతులకు ఇది ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు.

వాహనాల రాకపోకలు నిలిపివేత

జాతీయ రహదారి అధికారులు ఇటీవల వంతెనను పరిశీలించారు. గడ్డర్లు, బేరింగ్‌లు పాడైనట్టు గుర్తించారు. వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మరమ్మతులు చేయాలని ప్రతిపాదించారు. లేకుంటే మరింత ప్రమాదంలో పడుతుందని సూచించారు. ప్రభుత్వం స్పందించి పనులకు అనుమతులు మంజూరుచేసింది. హైవే అథారిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టడంతో బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మరమ్మతులకు మూడు నెలల సమయం పట్టనుందని అధికారులు చెబుతున్నారు.

- గడ్డర్లు, బేరింగ్‌లు ఎందుకు పాడయ్యాయి ?
- మెయింటెనెన్స్ లేకపోవడం, వాహనాల రద్దీనే కారణమా ?
- మరమ్మతులకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు
- మూడు నెలలపాటు భారీ వాహనాల రాకపోకలు బంద్
- పనులు మొదలు కాగానే పూర్తిగా నిలుపుదల

మెయింటెనెన్స్ లేకపోవడం

ఏదైనా ఒక నిర్మాణం చేపడితే ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ చూడాలి. కాని ఈ బ్రిడ్జి విషయంలో అటువంటిది ఏమీ లేదు. 2001 నిర్మాణం పూర్తి చేసి ఇప్పటికి పాతికేళ్లు అవుతోంది. అయినప్పటికి ఒకటి, రెండు సందర్భాల్లో ఏదో అరకొరగా పైపై పూతలు పూశారు తప్ప.. అంతకు మించి ఏమీ చేయలేదు. గడ్డర్లు ఎలా వున్నాయి ? బేరింగ్స్ పరిస్థితి ఏమిటి అని ఎప్పుడూ చూసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం వంతెనపై పగుళ్లు ఏర్పడడం, గోతులు పడడం, పైకి లేచిన ఇనుప చువ్వలు ప్రమాదకరంగా మారాయి. మరోవైపు బ్రిడ్జి గడ్డర్లతోపాటు 26 బేరింగ్‌లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. రెగ్యులర్ నిర్వహణ లేకపోతే బ్రిడ్జి మనుగడ ఎలా సాగుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడదే కొంప ముంచుతోందని, ఇప్పటికైనా అధికారులు స్పందించడంపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో పనులు చేపట్టి, ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ చేపట్టాలని సూచిస్తున్నారు.

దెబ్బతిన్న గడ్డర్లు, బేరింగ్‌లు

ఆర్‌అండ్‌బీ పరిధిలోని చించినాడ వంతెన 216 జాతీయ రహదారి నిర్మాణంతో ఎన్‌హెచ్ పరిధిలోకి వచ్చింది. వంతెనపై గడ్డర్లు, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 26 బేరింగ్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నిపుణుల అంచనా ప్రకారం నిర్మాణ పనులు పూర్తి కావడానికి మూడు నెలలు పడుతుంది. బేరింగ్, గెడ్డర్ల తయారీకి ఆర్డర్ ఇచ్చాం. అవి రాగానే చిన్న వాహనాల రాకపోకలు నిలిపివేస్తాం. రూ.5 కోట్ల ప్రాథమిక అంచనాతో పనులు చేపడుతున్నాం.

- శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్

ఉప్పు నీటి సాంద్రత

గోదావరిపై నిర్మించిన ఈ వంతెనకు సమీపంలోనే సముద్రం వుంది. ఈ సముద్రం నుంచి నీరు ఎప్పటికప్పుడు ఎగదన్నుతూ వుంటుంది. ఉప్పు సాంద్రత వల్ల కూడా ఈ వంతెన నిర్మాణానికి వాడిన ఐరన్ తుప్పు పట్టే అవకాశం వుంటుందనే ప్రచారం గతంలో సాగింది. అయితే దీనిని అప్పటి అధికారులు, పోలీసులు ఫేక్‌గా కొట్టి పారేశారు. తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెలవెలబోయిన వంతెన

చించినాడ బ్రిడ్జికి మరమ్మతులతో భారీ వాహన రాకపోకలు నిలిచిపోవడంతో ప్రధాన రహదారి వెలవెలబోయింది. కోల్‌కతా, ఒడిశా నుంచి భారీ వాహనాలు కత్తిపూడి-ఒంగోలు (మిగతా 8వ పేజీలో)


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సారథి, ఎమ్మెల్యే కామినేని

పెట్టుబడులను అడ్డుకుంటే.. వైసీపీకి పుట్టగతులు ఉండవు

- మంత్రి కొలుసు పార్థసారథి

కైకలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి):రాష్ర్టాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి వైపు తీసుకువెళుతుంటే ప్రతిపక్ష హోదా లేని వైసీపీ నాయకులు అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కైకలూరులో సోమవారం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి 20 లక్షల మంది యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే వైసీపీ పెట్టుబడులను అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి ప్రయత్నాలను ప్రజలు అవగాహన చేసుకుని తిప్పికొట్టాలి. విదేశాల నుంచి పరిశ్రమల రూపంలో వచ్చే పెట్టుబడులను రానివ్వకుండా విధ్వంసం సృష్టిస్తున్నారు. పెట్టుబడులను అడ్డుకుంటే వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను అందజేస్తాం' అని వెల్లడించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్మోహనరెడ్డి రాష్ర్టానికి ఏం చేస్తారని భావించే ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వారి మనోభావాలకు అనుగుణంగా ప్రజాపాలన అందిస్తున్నా మన్నారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతోపాటు ప్రజల అవసరాలను తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయాని తెలుసుకోవడంతోపాటు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నట్లు చెప్పారు. అనంతరం సభా వేదికపై ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు పాదాభివందనం చేశారు. 'మీ ఆశీస్సులతో మీ రాజకీయ పరిజ్ఞాన సూచనలతో ముందుకు వెళుతున్నా. మీ అభిమానమే అండగా ఉంటుంది' అని పేర్కొన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ ఎండీ ఎం.శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఎంపీపీ అడవి కృష్ణ, గృహనిర్మాణ, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు జీవీవీ సత్యనారాయణ, ఆర్.విజయరాజు, కేవీ సుబ్బారావు, డీపీవో కె.అనురాధ, జెడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నం రేవు పాట ఖరారు

పోలవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి):పోలవరం పురుషోత్తపట్నం ఫెర్రీ రేవు పాట ఎట్టకేలకు సోమవారం ఖరారయ్యింది. ఏలూరు జిల్లా పరిషత్ ఏవో ఎంజీ విజయ్‌కుమార్‌బాబు, ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంలో పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పాలడుగుల రత్నాజీరావు అనే వ్యక్తి రూ.14,00,400 లక్షలకు హెచ్చుపాటకు పాట దక్కించుకున్నారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి 2026 మార్చి 26వ తేదీ వరకు పాట నిర్వహించినట్టు ఎంపీడీవో తెలిపారు.

గోదావరి దోబూచులాట

వేలేరుపాడు/కుక్కునూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): గోదావరి ఎగువ భాగాన కురుస్తున్న వర్షాల కారణంగా నాలుగు రోజుల నుంచి వరద పెరుగుతూ తగ్గుతూ దోబూచులాడుతోంది. ప్రస్తు తం ప్రమాదస్థాయిలో లేక న్నా భద్రాచలం వద్ద 36 అడు గులకు చేరుకుంటూ ఆపై తగ్గుతూ మరలా పెరుగుతూ దోబూచులాడుతోంది. ఆదివారం సాయంత్రానికి 34.6 అడుగులుగా వున్న వరద ప్రవాహం సోమవారం సాయంత్రానికి 36.7 అడుగులకు పెరిగింది. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో వేలేరుపాడు మండలంలో ఎద్దువాగు వంతెన ఇంకా నీటమునిగే ఉంది. కుక్కునూరు మండలంలో కుక్కునూరు- దాచారం మధ్య గుండేటి వాగు లోలెవెల్ కాజ్‌వే ముంపులోనే ఉంది.


సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి

సత్వరం అర్జీల పరిష్కారం

- కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఈవో వెంకటలక్ష్మమ్మ, కార్పొరేషన్ కమిషనర్ భానుప్రతాప్‌లతో కలసి ప్రజల నుంచి 369 అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.


ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ కేపీఎస్ కిశోర్, ఏఎస్పీ సూర్యచంద్రరావు

చట్ట ప్రకారం చర్యలు : ఎస్పీ

ఏలూరు క్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి):ప్రతి ఫిర్యాదుపై క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ఏఎస్పీ సూర్యచంద్రరావుతో కలసి 48 మంది ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ విధానాన్ని ఉపయోగించడం వల్ల ఫిర్యాదుల స్వీకరణ పారదర్శకంగా, కాగిత రహితంగా నిర్వహించబడుతోందన్నారు.

అమ్మో.. ఆగస్టు!



- వచ్చే నెలలోనే అనేక లక్ష్యాలు
- పాస్ పుస్తకాల దగ్గర నుంచి ఇళ్ల వరకు ..
- సాధ్యమైనంత మేర పరిష్కరించే యత్నం
- ఓ వైపు పాలనా యంత్రాంగం బిజీబిజీ
- శాఖల వారీగా భారీ లక్ష్యాలు.. కొన్నింటిలో తడబాటు
- ఇప్పటికే బంగారు కుటుంబాల దత్తతపై నానాతిప్పలు

ఏ నెలకానెల లక్ష్యాలు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చినప్పుడల్లా అటు పాలనా యంత్రాంగానికి, ఇటు పార్టీ కేడర్‌కు పరీక్షలు పెట్టడమే ఆనవాయితీ. ఈసారీ అదే తరహా లో టెన్షన్ నడుస్తోంది. వచ్చేనెల యావత్తు లక్ష్యాలను అందుకోవడానికి ఇప్పటికే పడరాని పాట్లు పడుతున్నారు. మూడు సెంట్ల ఇంటి స్థలం, బంగారు కుటుంబాల దత్తత, భర్తను కోల్పోయి పింఛను కోసం ఎదురుచూస్తున్న వితంతువులు, ఇంకా జమ కాని తల్లికివందనం కోసం, పాత రేషన్‌కార్డుల స్థానంలో కొత్త రేషన్ కార్డులు, జగన్ బొమ్మ తొలగించి సరికొత్త రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కోసం ఆగస్టు నెల యావత్తు అందరికీ అగ్ని పరీక్షే పెట్టనుంది.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏడాది పాలన పూర్తయి రెండో ఏట అడుగిడిన తెలుగుదేశం ప్రభుత్వం నిత్యం మార్పుకోసమే ప్రయత్నిస్తోంది. ఒత్తిడులు ఎదురైనా ఆర్థికంగా వెసులుబాటు లేకపోయినా జనం మెచ్చేలా పాలన కొనసాగించాలని ప్రజా సమక్షంలో మంచి మార్కులు పొందేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. జగన్ జమానాలో ఐదేళ్ల జరిగిన ఘోరాలు-నేరాలు అన్నీ ఇన్నీ కావు. పేద కుటుంబాల దగ్గర్నుంచి, రైతువారీ కుటుంబాల వరకు అందరూ బాధితులే. ఇప్పుడు ఒక్కొక్కరుగా ఊపిరి పీల్చుకుంటున్నారు. పేద కుటుంబాలను దారిద్ర్యం నుంచి ఒడ్డు ఎక్కించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రాధాన్యత తీసుకుంది. గత మేలో నూజివీడులో జరిగిన కార్యక్రమంలో పీ-4కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఊపిరి పోశారు. ఆర్థికంగా స్థిరపడిన దాతలు పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం ఈ కార్యక్రమ లక్ష్యం. పారిశ్రామిక వేత్తల దగ్గర్నుంచి వివిధ వర్గాల వరకు సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపు ఇప్పుడిప్పుడే ఫలితాలకు చేరువవుతోంది. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికల్లా అధికార యంత్రాంగం గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం పూర్తి చేసి కార్యాచరణకు దిగి సత్ఫలితాలను సాధించేలా అడుగులు వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 99 వేలకు పైగా బంగారు కుటుంబాలను గుర్తించగా వీరిని దత్తత తీసుకోవడానికి రెండు వేల మందికి పైగా ముందు కొచ్చారు. ఆగస్టు రెండో వారంలోనే ఈ కార్యక్రమానికి పూర్తి కార్యరూపం రావచ్చు.

ఇళ్లు .. పట్టాలు ఎక్కడ వరకు వచ్చాయ్?

సాధ్యమైనంత మేర పేద వర్గాలకు ఈసారి తమ ప్రభుత్వ హయాంలో కనీసం ఎలా లేదన్న ఇల్లు కట్టుకోవడానికి మూడు సెంట్లు స్థలం కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేదవర్గాల నుంచి దరఖాస్తులను కోరారు. ఇంతకు ముందు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు కేటాయించిన వాటిలో చాలా వరకు ఇళ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఆయా లబ్ధిదారులు తమకు ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేసి దానికి బదులుగా మూడు సెంట్ల స్థలాన్ని (మిగతా 8వ పేజీలో)



రాజముద్రతో పాస్ పుస్తకాలు

పట్టాదారు పాస్ పుస్తకాల రూపు మార్చి రైతులకు అందించాలన్న లక్ష్యం వచ్చే నెలతోనే ముడిపడి ఉంది. రెవెన్యూపరంగా ఇప్పటికే అనేక ఒడిదుడుకులను రైతులు చవిచూశారు. రీ సర్వే దగ్గర్నుంచి మ్యుటేషన్ వరకు, సరిహద్దుల్లో వివాదాలు తొలగించకపోవడం వరకు వంటి ఎన్నో సమస్యలు ఇన్నాళ్లూ సాగుతూనే వచ్చాయి. వీలు కుదిరితే ఆగస్టులోనే ఎటువంటి వివాదం లేకుండా ఉన్న భూముల్లో కొన్నింటికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందించేందుకు కసరత్తు చేస్తున్నారు.

పాత రేషన్ కార్డులకు బదులుగా డిజిటల్ కార్డులు

పౌరసరఫరాల విభాగంలో మార్పులు, చేర్పులకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. రేషన్ పంపిణీలో మార్పులు తెచ్చారు. పాత తెలుపురంగు రేషన్‌కార్డుల స్థానంలో ఏటీఎం కార్డులను తలపించే రీతిలో సరి కొత్త కార్డులను ప్రజలకు ఆగస్టులోనే అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనో హర్ సాధ్యమేనంత మేర త్వరగానే కొత్త రేషన్‌కార్డులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు ఆరు లక్షలకు పైగా రేషన్‌కార్డులు న్నాయి. వీటికితోడు ఈ మధ్యనే కార్డుల్లో మార్పులు, చేర్పులకు భారీ సంఖ్యలో దరఖాస్తులు అందాయి. వీటినన్నింటికి ఆగమేఘాల మీద పరిశీలన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. వీటితో కలిపి కొత్తరేషన్ కార్డులు పంపిణీ చేస్తారా, లేదా ఇంతకుముందే మనుగడలో ఉన్న కార్డులకు మాత్రమే కొత్తవి ఇస్తారా..? అనే ప్రశ్నలు వెన్నాడుతున్నాయి. వచ్చే నెలలోనే ఈ వ్యవహారమంతా కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.


హౌసింగ్ పురోగతిపై సమీక్షిస్తున్న ఎండీ శివప్రసాద్, కలెక్టర్ వెట్రిసెల్వి

ఇళ్ల పురోగతి సాధించకుంటే చర్యలు

- రాష్ట్ర హౌసింగ్ ఎండీ శివప్రసాద్ హెచ్చరిక

ఏలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి):జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణ పురోగతి వేగ వంతం చేయాల్సిందేనని.. 15 రోజుల్లో పురోగతి కనిపించకపోతే వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారులను సస్పెండ్ చేస్తానని రాష్ట్ర హౌసింగ్ ఎండీ ఎం.శివప్రసాద్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి సోమవారం ఆయన హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లక్షా2వేల237 ఇళ్లు మంజూరు చేయగా 34వేల714 ఇళ్లు పూర్తయ్యాయని, 37,406 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇళ్లను డిసెంబరులోగా పూర్తి చేయాలన్నారు. నిడమర్రు, పెదవేగి, ముసునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి మండలాల ఏఈలు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై నెలవారీ లక్ష్యాలను నిర్దేశించామని, వాటి ప్రకారం లక్ష్యసాధనకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.హౌసింగ్ ఎస్.జయరామాచార్యులు, జిల్లా పీడీ సత్యనారాయణ, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

యాప్.. సోపాలు

అంగన్‌వాడీ వర్కర్ల అవస్థలు

లోపలి పేజీలో..

మార్గదర్శకం మీ ఇష్టం!

- పీ-4లో బాధ్యతలు ఐచ్ఛికమేనంటూ సవరణలు
- తొలుత జారీ చేసిన ఉత్తర్వులు ఉపసంహరణ
- శాంతించిన ఉపాధ్యాయులు

ఏలూరు అర్బన్, జూలై 28(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయుల నుంచి మూకుమ్మడిగా నిరసనలు, వ్యతిరేకత చుట్టుముడుతుండటంతో పీ-4లో టీచర్లు మార్గదర్శకులుగా రిజిస్ట్రేషన్ కావాలంటూ జిల్లా విద్యాశాఖ గత శుక్రవారం జారీచేసిన ఉత్తర్వులను సోమవారం ఉపసంహరించుకుంది. పీ-4లో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని టీచర్లను ఎలాంటి ఒత్తిడి చేయబోమని, తమ ఉత్తర్వులు కేవలం ఆసక్తివున్న వారికి మాత్రమేనని వివరణనిచ్చింది. ప్రజల ఆర్థిక అసమానతలను తొలగించేందుకు పీ-4(పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్) పేరిట ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమంలో మార్గదర్శకులుగా జిల్లాలో మండలానికి 190 మంది హెచ్‌ఎం/స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులు చొప్పున రిజిస్టర్ కావాలంటూ గత శుక్రవారం జిల్లా విద్యాశాఖ జారీచేసిన ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం వైరల్‌కాగా, టీచర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం విదితమే. విద్యాశాఖ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపిమూర్తి తక్షణమే పీ-4 బాధ్యతల నుంచి టీచర్లను తప్పించేలా సంబంధిత ఉత్తర్వులను నిలుపుదల చేయకపోతే ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇదికాస్తా విద్యాశాఖలో కలకలాన్ని రేపడంతో జిల్లా అధికారులు సోమవారం అప్రమత్తమయ్యారు. పీ-4లో మార్గదర్శకులుగా రిజిస్టర్ కావడమనేది స్వచ్ఛందం మాత్రమేకాగా, దానికి విరుద్ధంగా ఎందుకు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా విద్యాధికారులను రాష్ట్ర ఉన్నతాధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. మరోవైపు జిల్లా సర్వోన్నతాధికారి ఇదే విషయమై విద్యాధికారులను నిలదీసినట్టు సమాచారం. దీంతో తొలుత జారీచేసిన ఉత్తర్వులు కేవలం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను పీ-4లో భాగస్వామ్యం చేయడానికి ఉద్దేశించినవే తప్ప ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై ఎక్కడా ఒత్తిడి తేలేదని వివరణ ఇచ్చుకుంటూ, సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి తెలిపి వివరణ ఇవ్వడంతోపాటు, గత శుక్రవారం జారీచేసిన ఉత్తర్వులను సవరిస్తూ ఆదేశాలు జారీ చేయాలని సూచించినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే సవరణ ఉత్తర్వులను డీఈవో వెంకటలక్ష్మమ్మ సోమవారం మధ్యాహ్నం జారీచేశారు. పీ-4లో మార్గదర్శకులుగా రిజిస్టర్ కావడమన్నది టీచర్ల అభీష్టానికే పరిమితమని, ఆసక్తివున్నవారు స్వచ్ఛందంగా రిజిస్టర్ కావచ్చని వివరణ ఇచ్చారు. ఆ మేరకు గతంలో జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర విధులను అప్పగించడానికి కలెక్టర్ వ్యతిరేకమని డీఈవో వివరించారు.

తదుపరి కార్యాచరణను వాయిదా వేసుకున్న టీచర్స్ జేఏసీ

ఉత్తర్వులను ఉపసంహరించుకున్న దృష్ట్యా సోమవారం సాయంత్రం ఏలూరు డీఈవో కార్యాలయం వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాను టీచర్స్ జేఏసీ వాయిదా (మిగతా 8వ పేజీలో)

యాప్.. సోపాలు



అంగన్‌వాడీ వర్కర్ల అవస్థలు

బాల సంజీవని, పోషణ్ ట్రాకర్ యాప్‌లతో సమస్యలు

తరచూ మొరాయిస్తున్న సర్వర్లు

పౌష్టికాహారం పొందలేకపోతున్న గర్భిణులు, చిన్నారులు

ఏలూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, చిన్నారులు పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి పౌష్టికాహారం అందిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహార సరుకులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు తరచూ వస్తుండటంతో లబ్ధిదారులకు పౌష్టికాహార సరుకులను పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా బాల సంజీవని, పోషణ్ ట్రాకర్ అనే ప్రత్యేక యాప్‌లను రూపొందించాయి. ఈ యాప్‌ల ద్వారా లబ్ధిదారుల ఫేస్ రికగ్నేషన్ (ముఖ ఆధారిత గుర్తింపు)ను అందుబాటులోకి తీసుకువచ్చాయి. ఏలూరు జిల్లాలో 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు చిన్నారులు 48,563 మంది, 3 నుంచి ఆరు సంవత్సరాలలోపు చిన్నారులు 23,499 మంది ఉన్నారు. ప్రభుత్వం ఈ చిన్నారులందరికీ ప్రతి నెలా ఫేస్ రికగ్నేషన్ తీసుకుని పౌష్టికాహారం తీసుకునేలా ఈ యాప్‌లను రూపొం దించాయి. ఈ యాప్‌లలో ఫేస్ రికగ్నేషన్ ద్వారా నమోదైతేనే లబ్ధిదారులకు పౌష్టికాహార సరుకులు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఇక్కడే సమస్యలు ఎదురవుతున్నాయి. చాలా వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో సాంకేతిక సమస్యల కారణంగా సర్వర్ సరిగా పని చెయ్యకపోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు లబ్ధిదారులు కూడా నానా అవస్థలు పడుతున్నారు. బాలింతలు, గర్భిణులు రోజుల తరబడి అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ యాప్‌లలో లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే సమయంలో ఫేస్ రికగ్నేషన్‌తో పాటు ఆధార్‌కు లింక్ అయి ఉన్న మొబైల్‌కు వచ్చే ఓటీపీని నమోదు చెయ్యాల్సి ఉంటుంది. సిగ్నల్ సరిగా లేక సర్వర్ పనిచెయ్యకపోవడంతో పాటు పలు సాంకేతిక సమస్యలతో మధ్యలోనే ఆగిపోతుందని దీంతో పౌష్టికాహార సరుకులు ఇచ్చేందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనికితోడు పలు అంగన్‌వాడీ కేంద్రాలలో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన బాలసంజీవిని యాప్‌లో నమోదు చేసే సమయంలో తీసుకున్న ఫేస్ రికగ్నేషన్‌కు సరుకులు ఇచ్చే సమయంలో తీసుకునే దానికి సరిపోల్చడం లేదని, కొన్ని సార్లు అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహార సరుకులు ఉన్నా ఈ యాప్‌లో లేవని చూపుతుండటంతో లబ్ధిదారులకు అందించడం సాధ్యపడటం లేదని అంగన్‌వాడీలు చెబుతున్నారు. అలాగే కేంద్రప్రభుత్వం రూపొందించిన పోషణ్ ట్రాకర్ యాప్‌లో కూడా లబ్ధిదారుల ఈ కేవైసీ చేసే సమయంలోనూ సర్వర్ సరిగా పనిచెయ్యక ఆలస్యమవుతుందని దీంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అంగన్‌వాడీలు వాపోతున్నారు. జిల్లాలో 2,226 అంగన్‌వాడీ కేంద్రాలుండగా ప్రభుత్వం ప్రతి కేంద్రానికి మొబైల్ ఫోన్‌లు అందజేసింది. వాటికి ప్రతినెలా నెలకు 2 జీబీతో ఇంటర్‌నెట్ సౌకర్యం అందిస్తుంది. కానీ వాటిలో 85 శాతం ఫోన్‌లు సరిగా పనిచెయ్యక పోవడంతో చాలామంది కార్యకర్తలు తమ సొంత మొబైల్ ఫోన్‌లనే వాడుతున్నారు. ఇంటర్‌నెట్ కూడా నెలకు 2 జీబీ చాలక పోవడంతో తమ సొంత డబ్బులతో అదనంగా మరో 3 జీబీ వరకు రీచార్జ్ చేసుకోవాల్సి వస్తుందని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు (ఫైల్)

సమస్యలు పరిష్కరించాలి

ఆకివీడు, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ వర్కర్లు పనిభారంతో సతమతమవుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో ఆందోళనలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తమ కష్టాలు తొలగుతాయని అనుకున్నారు.ఏడాదైనా తమని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయా లని, మినీ సెంటర్లను అప్ గ్రేడ్ చేసి సమానంగా వేతనాలు ఇవ్వాలని తదితర డిమాండ్లు చేస్తున్నారు.

• సంక్షేమ పథకాలు అందించాలి



గౌరవ వేతనం అంటూనే ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసి సంక్షేమ పథకాలకు అనర్హులు అంటు న్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా సంక్షేమ పథకాలు వర్తించాలి. తల్లికి వందనం, వృద్ధాప్య, వితంతు పింఛన్లు కూడా అందించాలి. కనీస వేతనం రూ.26 వేలు చేయాలి.

కె.ఝాన్సీ, అంగన్‌వాడీ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు

• ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. గ్రాట్యూటీ జీవో నెం.8ను మార్చు చేయాలి. పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుచేయాలి. వేసవి సెలవులు ఇవ్వాలి. బాల సంజీవిని యాప్‌లో మార్పులు చేయాలి.

వై.రాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు

• హామీలు అమలు చేయాలి



వైసీపీ ప్రభుత్వం ఉండగా 42 రోజులు సమ్మె చేశాం. కూటమి నేతలు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా న్యాయం చేయడం లేదు.

డి.కల్యాణి, జిల్లా కార్యదర్శి

• యాప్‌లతో పనిభారం ..



యాప్‌లతో పనిభారం పెంచుతున్నారు.ఆన్లైన్‌లో రిజిస్టర్ అయి తేనే వచ్చే నెలలో సరుకులు వస్తాయని బెదిరిస్తున్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో అంగన్‌వాడీ సెంటర్‌కి వచ్చే లబ్ధిదారులు, పిల్లలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇది ఐసీడీఎస్ లక్ష్యానికి విరుద్ధం.

ఎండీ హసీనా, జిల్లా సహాయ కార్యదర్శి

పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం



జిల్లాలో 6 నెలలనుంచి 3 సంవత్సరాల లోపు చిన్నారులు 48,563 మంది, 3 నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు 23,499 మంది ఉన్నారు వీరందరికీ పౌష్టికాహారం పంపిణీ చేసే సమయంలో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో సర్వర్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు మా దృష్టికి తీసుకు వస్తున్నారు. ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి అటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నాం. ప్రతి లబ్ధిదారునికి పౌష్టికాహారం అందిచడమే మా లక్ష్యం.

- పి.శారద, పీడీ, ఏలూరు జిల్లా



లింగపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సరుకులు అందుకుంటున్న లబ్దిదారులు

ఒక సమాచారం .. రెండు యాప్‌లా ?

అత్తిలి, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పోషకాహార పంపిణీలో సాంకేతిక సమస్యలు తలెత్తి కార్యకర్తలు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. పోషకాహారం పంపిణీకి లబ్ధిదారులు ముఖ ఆధారిత గుర్తింపునకు ప్రవేశపెట్టిన యాప్‌లు మొరాయిస్తుండడంతో గంటల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో 7 ప్రాజెక్టులు ఉన్నాయి. 1626 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆరు నెలలు నుంచి మూడు ఏళ్ల వయసు వారు 41,276 మంది చిన్నారులుండగా, మూడేళ్ళ నుంచి ఆరేళ్ళలోపు వారు 22,189 మంది ఉన్నారు. ఇళ్ల వద్ద పోషకాహారం పంపిణీలో భాగంగా లబ్ధిదారులకు ప్రతి నెల రెండు విడతలు సరుకులు అందజేస్తున్నారు. ఈ కారణంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలు చదువుపై దృష్టి సారించలేక పోతున్నారు. పంపిణీలో పారదర్శకత నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం, బాల సంజీవని, కేంద్రం పోషణ్ ట్రాకర్ యాప్‌లను తీసుకొచ్చాయి. ఇవి గతంలో ఉన్నా లబ్దిదారులు ముఖ అధికారిత గుర్తింపు నమోదు కాకున్నా రిజస్టర్‌లో సంతకం తీసుకుని వస్తువులు ఇచ్చేవారు. జూలై నెల నుంచి ముఖ ఆధారిత గుర్తింపు తప్పనిసరి చేయడంతో సర్వత్రా సమస్య తలెత్తింది. యాప్‌లు పనిచేయక ఇబ్బంది ఎదురవుతోంది. ఒకే యాప్‌లో వివరాలు నమోదు చేసే వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని అంగన్‌వాడీ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సాంకేతిక సమస్యలతో యాప్ నిలిచిన ప్రతి సారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నామని అయినా ఫలితం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సరుకులు పక్కదారి

అంగన్వాడీలపై కొరవడిన పర్యవేక్షణ

చిక్కిన కోడి గుడ్డు.. చిన్నారులకు అందని పోషకాహారం

పోలవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో అంగన్వాడీలపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో శిశువులకు అందవలసిన పోషక ఆహారం గుడ్లు, పాలు పక్కదోవ పడుతున్నాయి. శిశువులకు నిత్యం అందించే గుడ్డు సాధారణంగా 50 నుంచి 60 గ్రాములు ఉండవలసి ఉండగా కేవలం 35, 40 గ్రాముల పరిమాణం ఉన్న గుడ్లను వినియో గిస్తున్నారు. సీడీపీవో, అంగన్వాడీ సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడీలు అదే గుడ్లను వినియోగిస్తున్నారు. దీనివల్ల శిశువులకు అందవలసిన పోషకాలు అందక వయసుకి తగిన బరువు ఉండకపోవడం అనారోగ్యాలు, బలహీనత, రక్తహీనతల బారిన పడుతున్నారు. కొంతమంది అంగన్వాడీలు గుడ్లను, పాల ప్యాకెట్లను బయట మార్కెట్‌లో విక్రయించి



సొమ్ములు చేసుకుంటున్నారని, అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీలను ఆయాలకు వదిలిపెట్టి తమ వ్యక్తిగత కార్యకలాపాలు చేసుకుంటున్నారని అంగన్వాడీల మొహం కూడా చూడడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గతంలో సీడీపీవో కార్యాలయం పోలవరం మండల కేంద్రంలో ఉండేది. ఇటీవల మెర్జింగ్ పేరిట కార్యాలయాన్ని కొయ్యలగూడెం తరలించడంతో పర్యవేక్షణ కొరవడింది. దీంతో పోషకాహారాలు పక్కదారి పడుతున్నాయి.

గుట్టుగా బాల్య వివాహాలు

పోలవరం మండలంలో గూటాల, కొత్తపట్టిసీమ, పోలవరం, ఎల్ఎన్‌డీ పేట, ఇతర ఏజన్సీ గ్రామాల్లో బాల్య వివాహాలు గుట్టుగా జరుగుతున్నా పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయి. ఎల్ఎన్‌డీ పేట గ్రామంలో ఇటీవల ఒక బాల్య వివాహం విషయంలో వివాదం అవడంతో నిలిచిపోయింది. రెండు వారాల క్రితం 17 సంవత్సరాల బాలికకు వివాహమైంది, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఇదే గ్రామంలో కొన్ని బాల్య వివాహాలు జరిగాయి. అడ్డుకోవాల్సిన అంగన్వాడీలకు స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. ఎల్లండీపేటలో బాల్యవివాహం విషయంలో అడ్డుపడిన ఒక కార్యకర్త స్థానిక రాజకీయ నాయకుల వత్తిళ్ళకు విసిగి గతనెలలో రాజీనామా చేసింది. గూటాల గ్రామంలో ఒక అంగన్వాడీ కార్యకర్త అనారోగ్య కారణాలతో రాజీనామా చేయగా, కొత్తపట్టిసీమ గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా కూడా రాజీనామా చేసింది. ఈ ఖాళీలు భర్తీ చేయక పోవడం వలన పక్క అంగన్వాడీలపై అదనపు భారం పడుతోంది. దీనికి తోడు అంగన్‌వాడీ కార్యకర్తలు లబ్ధిదారుల ముఖ హాజరు కోసం ఈకేవైసీ సర్వే చేస్తున్న నేపథ్యంలో గత రెండు నెలలుగా అంగన్వాడీల నిర్వహణ బాధ్యత ఆయాలపై పడింది.

పులస జాడేది ?

సీజన్ వచ్చినా కనిపించని చేప

కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి



ఏటా గోదావరికి ఎర్రనీరు వస్తోందంటే గోదావరి తీర ప్రాంత ప్రజలు పులసలు గురించి ఎదురు చూస్తారు. ఎర్ర నీరు వచ్చిన వెంటనే జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలో మత్స్యకారులు నిరంతరం పులస చేపల కోసం వేటాడుతుంటారు. వివిధ ప్రాంతాల నుంచి పులసలు కొనేందుకు ఎగబడేవారు. గతంలో ఈ సీజన్‌లో ఎక్కువ సంఖ్యలో పులసలు పడేవి. కొన్నేళ్లుగా గోదావరిలో పులస జాడ కరువైంది.ఐదేళ్ల క్రితం తక్కువ సంఖ్యలో పులసలు దొరికేవి. ఇటీవల గోదావరిలో మత్స్యకారులు నిరంతరం పులసలు కోసం వేటాడుతున్నప్పటికి దొరకడం లేదు. దీంతో అటు మత్స్యకారులు ఇటు పులస ప్రియులు నిరాశకు గురవుతున్నారు.రాను రాను గోదావరిలో పులసలతో పాటు నిత్యం దొరికే చేపలు కూడా అంతరించిపోతున్నాయని పలువురు మత్స్యకారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం అయితే గోదావరిలో ప్రస్తుతం ఎర్ర నీరు వచ్చి గోదావరి ప్రవాహం ఉన్నప్పటికి పులసను చూడలేదని పలువురు మత్స్యకారులు చెబుతున్నారు. ఎక్కడో ఒక చోట దొరక్కపోతుందా అనే ధీమాతో అనేక మంది నేటికి గోదావరి చుట్టు తిరుగుతూనే ఉన్నారు. కొంతమంది అయితే సిద్ధాంతం, రావులపాలెం, ప్రాంతాలకు వెళ్లి అక్కడ దొరికే ఒడిశా చేపలను కొనుగోలు చేసి తిని పులస తిన్నామని చెప్పుకుంటూ తృప్తి పొందుతున్నారు.

- ఆచంట (ఆంధ్రజ్యోతి)

సొంత ఊరికి కొంత మేలు

తాను చదివిన పాఠశాలలో రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు



తాడేపల్లిగూడెం రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): 30 ఏళ్ల క్రితం తాను చదివిన పాఠశాలలో వసతులు లేవని తెలిసి సొంత ఖర్చుతో పాఠశాల అభివృద్ధికి బాటలు వేశారు. తాను చదువుకున్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని వసతులు ఉండాలని సంకల్పించి ఎంత ఖర్చయినా భరిస్తా అంటూ పాఠశాల నిర్వాహకులకు భరోసా ఇవ్వడమే కాకుండా ఆరునెలల్లోనే పాఠశాల రూపురేఖలు మార్చారు. తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లికి చెందిన వ్యాపార వేత్త పసుమర్తి రామ్మోహన్ గ్రామంలోని హైస్కూల్‌లో చదువుకున్నారు. ఆయన హైద్రాబాద్, విశాఖ పట్టణం నగరాల్లో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సొంత గ్రామంపై మక్కువతో తాను చదువుకున్న పాఠశాలలో సుమారు రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. స్కూల్ ఆవరణలో తుప్పలు పెరిగిన ప్రాంతాన్ని చదును చేసి పిల్లలు సైకిళ్లు పెట్టుకునేందుకు షెడ్ నిర్మించడంతో పాటు ప్రహరీకి ఆనుకొని ఉన్న ప్రాంతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. వాటితో పాటు కంప్యూటర్ ల్యాబ్ రీమోడలింగ్ చేసి 10 కంప్యూటర్‌లు, ల్యాబ్‌లోకి ఫర్నిచర్, 10 సీసీ కెమేరాలు, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల కోసం సౌండ్ బాక్స్ తదితర వసతులు ఏర్పాటు చేశారు. వాటితో పాటు ఆట స్థలంలో పిల్లల కోసం ప్రత్యేక క్రీడా మైదానాల నిర్మాణం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫెన్సింగ్, గేటులకు తన మిత్రుడు పసుమర్తి చందు పేరును, కంప్యూటర్ ల్యాబ్, సైకిల్ షెడ్ తదితరాలకు పసుమర్తి రామచంద్రం, పార్వతమ్మల పేర్లు పెట్టాలని భావిస్తున్నారు. అన్నీ సిద్ధమయ్యాక పాఠశాల వసతులను ప్రారంభించాలనుకుంటున్నారు. భావిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి రూ.12 లక్షల వరకూ నిధులు ఖర్చుచేసి వసతులు కల్పించడంపై సర్పంచ్ పోతలు అన్నవరం, ఎంఈవో వి.హనుమ, పీఎంకే జ్యోతి, హెచ్‌ఎం లాల్ బీబి పూర్వ విద్యార్థి రామ్మోహన్ దాతృత్వాన్ని కొనియాడుతున్నారు.



నా పాఠశాల బెస్ట్‌గా ఉండాలి..



నేను ఇదే పాఠశాలలో 1990లో పదో తరగతి చదువుకున్నాను. తరువాత మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తూ వ్యాపార రంగంలో అడుగు పెట్టాం. మా తండ్రి శేషగిరిరావు తోటివారికి ఉపయోగపడాలని మా అన్నదమ్ములకు నేర్పించారు. నా గ్రామంలో నేను చదివిన పాఠశాలలో మెరుగైన వసతులు ఉండాలనే ఇవన్నీ ఏర్పాటు చేస్తున్నాను. మరిన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక ఉంది. గ్రామంలోని స్నేహితులంతా సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది.

- పసుమర్తి రామ్మోహనరావు, పూర్వ విద్యార్థి



స్కూల్ ఆవరణలో నిర్మించిన సైకిల్ షెడ్డు



పాల నురగల జలపాతం !

గుబ్బల మంగమ్మతల్లి ఆలయం వద్ద ఉన్న ఎదురెక్కుడు కొండవాగు జలపాతం భక్తులకు కనువిందు చేస్తున్నది. రెండు రోజుల క్రితం వరకు ఏజెన్సీలో విస్తారంగా వర్షాలు కురవడంతో అమ్మవారి తలపై నుంచి జలపాతం ఉధృతంగా ప్రవహించేది. వర్షాలు తగ్గడంతో తెల్లటి పాల నురగను తలపించేలా అమ్మవారి తలపైనుంచి జలపాతం భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తున్నది. ఈ మనోహర దృశ్యాన్ని చూసినవారంతా పరవశులయ్యారు

- బుట్టాయగూడెం(ఆంధ్రజ్యోతి)

ద్వారకాతిరుమల సమాచారం

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల చిన వెంకన్న క్షేత్రంలో ఈనెల 28 రాత్రి 7.30 గంటల సమయానికి ఖాళీ ఉన్న రూములు, కాటేజీల వివరాలిలా ఉన్నాయి.

రాణి చిన్నయమ్మారావు సదనం	31
టీటీడీ సత్రం	11
ధర్మ అప్పారాయ నిలయం	89
బాలాజీ సదనం	4
కాటేజీలు	29

గిరిజనులకు గూడు

రూ. 10 కోట్లతో బహుళ ప్రయోజనకర భవనాల నిర్మాణం

ఆదివాసీలకు ప్రయోజనకరం

బుట్టాయగూడెం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా కెఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని ఆదివాసీ కొండరెడ్ల గ్రామాల్లో పీఎం జన్‌మన్ పథకంలో సుమారు 10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బహుళ ప్రయోజనకర భవనాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. భవనాలు పూర్తయితే ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల వెతలు తీరను న్నాయి. మారుమూల ప్రాంతాల్లోని కొండరెడ్లు గ్రామ అవసరాలను తీర్చుకోడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొండరెడ్ల అభివృద్ధి కోసం జన్‌మన్ పథకాన్ని అమలు చేస్తూ వివిధ కరాల పథకాలను అమలులోకి తెచ్చింది. దీనిలో భాగంగా భవనాలను నిర్మిస్తున్నది. బుట్టాయ గూడెంలోని రామనర్సాపురం, నాగన్నగూడెం, ఉప్పరిల్ల, వేరుమద్దిగూడెం, వీరన్నపాలెం, మోతుగూడెం, తానిగూడెం, లంకపాకల, గొట్టాలరేవు, రెడ్డిబోడ్డేరు, రేపల్లె, రేగులపాడు, పోలవరం మండలం లోని కల్లుమామిడి, తండేడుకొండ, చిలకలూరు, ఉడతపల్లి గ్రామాల్లో భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. 16 గ్రామాల్లో నిర్మిస్తున్న భవనాలు వందలాది కుటుంబాలకు ఆసరాగా నిలవనున్నాయి. ఒక్కో భవనానికి ప్రభుత్వం రూ.60 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నది.

భవనాలతో బహుళ ప్రయోజనాలు

పాఠశాలకు, అంగనవాడీ కేంద్రం నిర్వహణకు, సమావేశాలు జరుపుకోడానికి, శుభ కార్యాలకు, కమ్యూనిటీ హాలు, తుఫానులు, అత్యవసర సమయాల్లో గ్రామస్తులు తల దాచుకోడానికి ఎటు వంటి అవకాశాలు లేని గ్రామాలు ఏజెన్సీలో అనేకం ఉన్నాయి. అలాంటి గ్రామాల్లో పాఠశాలకు, అంగనవాడీ కేంద్రానికి భవనాలు లేకపోయినా బహుళ ప్రయోజనకర భవనంలో నిర్వహించుకోవచ్చు. గ్రామస్థులు గ్రామాభివృద్ధి కోసం అవసరమైన సభలు, సమావేశాలు ఇందులోనే నిర్వహించుకోవచ్చు. వర్షాకాలంలో ఇళ్లు పడిపోయినవారు ఉండేందుకు, గ్రామస్తులు శుభకార్యాలు జరుపుకోడానికి వీలుగా భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. బహుళ ప్రయోజనకర భవనాల నిర్మాణాలు పట్ల కొండరెడ్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జన్‌మన్ పథకంలో గిరిజనులకు వ్యక్తిగతంగా కూడా ఇళ్లు నిర్మిస్తున్నది. బుట్టాయగూడెం మండలంలో 404, జీలుగుమిల్లి మండలంలో 15, పోలవరం మండలంలో 9, వేలేరుపాడు మండలంలో 33 మొత్తం 580 ఇళ్లను 86 గ్రామాల్లోని కొండరెడ్లకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటికి 2.39 లక్షలు ఖర్చు చేస్తున్నామని ఇప్పటి వరకు 74 ఇళ్ళు పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని సెప్టెంబరుకు పూర్తి చేస్తామన్నారు.



గొట్టాలరేవులో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న బహుళ ప్రయోజనకర భవనం

భవనాలను రక్షించుకోవాలి



జన్‌మన్ పథకంలో బహుళ ప్రయోజనకర భవనాలతో కొండరెడ్లకు వసతి ఇబ్బందులు తప్పుతాయి. గ్రామస్థులు కమిటీగా ఏర్పడి తమ అవసరాలకు భవనాలను ఉపయోగించుకోవాలి. కోట్ల రూపాయల ఖర్చుతో మారుమూల ప్రాంతాల్లో నిర్మిస్తున్న భవనాలను కాపాడుకోవలసిన బాధ్యత గ్రామస్తులపైనే ఉంది.

- ఐటీడీఏ పీవో, కె.రాములు నాయక్



నన్నయ భవనాలకు త్వరలో కొత్తపేర్లు

రాజమహేంద్రవరం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గోదావరి జిల్లాల విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి స్థాపించబడిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇక్కడి ప్రాంగణంతో బాటు కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల్లోని పలు భవనాలకు కొత్త పేర్లు పెట్టనున్నట్లు తెలిసింది. సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధులతో పాటు వివిధ రంగాల ద్వారా సమాజానికి విశేష సేవలు అందించిన కొంతమంది ప్రముఖుల పేర్లను ఆయా భవనాలకు నామకరణం చేయాలని విశ్వవిద్యాలయం అధికార వర్గాలు నిర్ణయించుకున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెల్సింది. నన్నయ విశ్వవిద్యాలయం స్థానిక ప్రాంగణంలోని కేంద్ర పరిపాలనా భవనానికి సంకల్పసదన్ అని, ఎమినిటీస్ సెంటర్‌కు సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం, ఇంటర్నేషనల్ వసతిగృహానికి భగత్‌సింగ్ సదన్‌గా నామకరణం చేయనున్నారు. అలాగే ఉపకులపతి బంగ్లాకు శ్వేతసౌధగానూ బాలికల వసతిగృహానికి ప్రాణహితగానూ, బాలికల వసతిగృహం మరో భవనానికి కల్పనాచావ్లా పేరును, బాలుర వసతిగృహానికి వశిష్ట వసతి గృహంగానూ , బాలుర వసతిగృహం -2కు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరు పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సైన్స్ భవనానికి ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త సర్ సీవీ రామన్ పేరును, ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లకు సర్ ఆర్థర్ కాటన్ పేరును, ఇంజనీరింగ్ కళాశాల భవనానికి భారతదేశపు ప్రఖ్యాత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరును, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ భవనానికి రతన్‌టాటా పేరును, మల్టీపర్పస్ సెంటర్‌కు సధర్మ సదన్‌గా పేర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ ప్రాంగణంలోని గ్రంథాలయానికి నారాయణభట్టు విహార్‌గానూ, రెండు బాలికల వసతి గృహాలకూ జయసంహిత, వసుంధరగానూ నామకరణం చేయనున్నారు. తాడేపల్లిగూడెంలోని నన్నయ ప్రాంగణంలోని బాలికల వసతిగృహానికి డొక్కా సీతమ్మ పేరును పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ వద్ద ఆంధ్రజ్యోతి ప్రస్తావించగా ఈవిధంగా త్వరలో నామకరణాలు చేయనున్న విషయాన్ని ధృవీకరించారు.

ఏయూ దూరవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం ద్వారా డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఏలూరు సీఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, స్టడీసెంటర్ కో-ఆర్డినేటర్ రామరాజు తెలిపారు. విద్యార్థులు సెప్టెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు కళాశాల ప్రాంగణంలోని యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు.

చెస్ పోటీలో సత్తా చాటిన ఏలూరు బాలిక



ఏలూరు రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఆదివారం జరిగిన అండర్-8 చెస్ రాష్ట్రస్థాయి పోటీలో ఏలూరుకు చెందిన మూడో తరగతి విద్యార్థిని ఎండీ జారా అద్భుతంగా ఆడి రెండో స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్రస్థాయి సీనియర్ బాలికలు, అండర్-8 విభాగంలో చెస్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జారా సత్తా చాటి రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం సాధించింది. జారా తండ్రి ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. బాలిక ఏలూరులోని భాష్యం ఇంగ్లీషు మీడియంలో మూడో తరగతి చదువుతుంది. జారాను పాఠశాల ఉపాధ్యాయులు, నగర ప్రముఖులు అభినందించారు.

3న నర్తన బాల అవార్డుల ప్రదానం



ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న జేసీ ధాత్రిరెడ్డి

ఏలూరు రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు నగరానికి చెందిన అభినయ నృత్యభారతి ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తేదీన ఏలూరు వైఎంహెచ్‌ఏ హాల్‌లో 10వ జాతీయ స్థాయి నర్తనబాల అవార్డుల ప్రదానం నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు అంబికా కృష్ణ,మనోహర్ గోపాల్ లునాని, నాట్యాచార్య దువ్వి హేమసుందర్ తెలిపారు. దీనికి సంబంధించి ఆహ్వాన పత్రికలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. హేమసుందర్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 70 మంది చిన్నారులు ఈ అవార్డులకు ఎంపికైనట్టు తెలిపారు. వీరితో పాటు నృత్యరంగంలో ప్రతిభ కనబరుస్తూ 2025 పదో తరగతి పరీక్షల్లో 580 కిపైగా మార్కులు సాధించిన 12 మంది నృత్య రంగ చిన్నారులకు అభినయ విద్యా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు.



భీమవరంలో ఆసుపత్రి సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గీతాబాయి

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు

పశ్చిమ గోదావరి జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ జి.గీతాబాయి

భీమవరం టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షల నిర్వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి అధ్యక్షతన గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలుపై ఆసుపత్రి సలహా సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొత్త స్కానింగ్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, పునరుద్ధరణకు రెండు, మార్పుల కోసం 6 దరఖాస్తులు, స్కానింగ్ సెంటర్ మూసివేతకు ఒక దరఖాస్తు అందగా అనుమతులు మంజూరుపై సలహా సంఘ సమావేశంలో చర్చించారు. జిల్లా అంతటా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానాలు చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ రమణరాజు, వెంకటేశ్వర్రావు, ప్రభాకర రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఏడ్యుకేషన్ అధికారి కుమారి, ఎపిడిమిక్ విభాగం ఎంపీహెచ్‌ఈవో పి.సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.



మిగులు భూముల్లో వరి నాట్లు వేస్తున్న సీపీఎం రాష్ట్ర బృందం

ఎర్రకాలువ మిగులు భూములు..
పేదలకు పంచాలి

▸ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

▸ మిగులు భూముల్లో పార్టీ శ్రేణులతో కలిసి నాట్లు

జంగారెడ్డిగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఎర్రకాలువ జలాశయం మిగులు భూములను పేదలకు పంచి వారికి సాగు హక్కు కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఎ. పోలవరం గ్రామంలో ఎర్రకాలువ జలాశయం మిగులు భూముల్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు బృందం పర్యటించింది. రాష్ట్ర బృందానికి భారీగా సీపీఎం శ్రేణులు ద్విచక్ర వాహనాలతో స్వాగతం పలికి జలాశయం మిగులు భూముల్లోకి తీసుకువెళ్లారు. ముందుగా ముదిగొండ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జలాశయం మిగులు భూముల్లో పార్టీ జెండాలు పాతి దుక్కి దున్ని నాట్లు వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం మండలాల్లోని ఎర్రకాలువ ప్రాజెక్టు మిగులు భూముల్లో సుమారు వెయ్యి ఎకరాలు ఉన్నాయని ఈ భూములను పేదలకు సాగు కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఎ. పోలవరంలోని జలాశయ భూముల్లో సాగు చేస్తూ భూ స్వాములపై పోరాడుతూ ఎన్ని కేసులు పెట్టినా భయపడకుండా పేదలు ఈ భూములను సాగుచేసుకుంటున్నారన్నారు. రైతులకిచ్చిన నష్టపరిహారం కూడా భూస్వాములే తీసుకున్నారని, అధికారులే భూస్వాములకు సహ కరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూస్వాములు పేదలపై పెట్టిన కేసులు ఎత్తివెయ్యాలని, పేదలు సాగుచేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు బలరాం, జిల్లా కార్యదర్శి రవి, జిల్లా కమిటీ సభ్యులు టి. నాగమణి, పి. రామకృష్ణ, పి. సూర్యారావు, ఫ్రాన్సిస్, దుర్గా రావు, వెంకటరావు, సుధారాణి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఐవో యోహాన్

6 కాదు 5 పేపర్లే

▸ కొత్తగా ఒక మార్కు ప్రశ్నలు

▸ ఇంటర్ ఫస్టియర్ సంస్కరణలపై ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ

ఏలూరు అర్బన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26)నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశపెట్టిన సంస్కరణల్లో భాగంగా అన్ని సబ్జెక్టుల్లో కొత్త సిలబస్, పరీక్షల్లో ప్రశ్నల విధానంపై కళాశాలల ప్రిన్సిపాల్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.యోహాన్ ఆదేశించారు. సోమవారం స్థానిక సీఆర్‌ఆర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంస్కరణలపై శిక్షణ ఇచ్చారు. నూతన విధానానికి అనుగుణంగా పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. కొత్తగా ఒక మార్కు ప్రశ్నలను పరీక్షలకు ప్రవేశపెట్టారని వెల్లడించారు. ఇప్పటివరకు అన్ని సబ్జెక్టుల్లో ఉన్న 6 పేపర్ల స్థానే ఇక మీదట 5 పేపర్ల విధానం ఉంటుం దన్నారు. గణితంలో పేపర్-ఏ, బీలు ఇక ఉండబోవని, ఒకే సబ్జెక్టుగా ఉంటుందని, అలాగే బోటనీ, జువాలజీ కలిపి బయాలజీ సబ్జెక్టుగా బోధిస్తారని తెలిపారు. ద్వితీయ భాష తెలుగు/సంస్కృతం/ఉర్దూ/ హిందీతోపాటు, అదనంగా పేపర్-2గా వివిధ సబ్జెక్టుల్లో 24 ఎలక్టివ్ పేపర్ల నుంచి ఒకదానిని ఎంపిక చేసుకుని పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. పర్యావరణ విద్య, నైతిక, మానవీయ విలువల పరీక్షల మాదిరిగానే ఈ ఎలక్టివ్ పేపర్‌పై కూడా తప్పనిసరి పరీక్ష ఉంటుందని, విద్యార్థి ఈ పరీక్షలోనూ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందన్నారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా 6వ సబ్జెక్టుగా సైన్సు లేదా మ్యాథ్స్ గ్రూపు నుంచి ఒక దానిని ఎంపిక చేసుకోవడానికి ఐచ్ఛిక సబ్జెక్టుగా తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ 6వ ఐచ్ఛిక సబ్జెక్టును బోధించేందుకు వీలుగా కళాశాల టైం టేబుల్‌ను ప్రిన్సి పాల్స్ రూపొందించుకోవాలని సూచించారు. ఆ మేరకు విద్యార్థి అడ్మిషన్ ఫారాన్ని నింపేటప్పుడే ఐచ్ఛిక సబ్జెక్టు వివరాలను పొందు పర్చాలని, ఆ విద్యార్థులకు సంబంధిత 6వ సబ్జెక్టులో పరీక్షను నిర్వహించడం జరుగు తుందని, సాధించిన మార్కులను మాత్రం మార్క్సు మెమోలో నమోదు చేయబోరని స్పష్టం చేశారు. ఇతర గ్రూపుల సబ్జెక్టులపైనా విద్యార్థులకు పట్టు, అవగాహన కోసమే ఎంపీసీ, బైపీసీలకు 6వ సబ్జెక్టును ఐచ్ఛికంగా చేర్చారని వివరించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి శేఖర్ బాబు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేత తగదు

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్

ఆచంట, జూలై 28(ఆంధ్రజ్యోతి):ఉండి నియోజకవర్గంలోని ధర్మపురి అగ్రహారంలో దళితుల ఇళ్ల కూల్చివేత మంచి పద్ధతి కాదని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. సోమవారం ధర్మపురి అగ్రహారం వెళ్ళకుండా పుష్పరాజ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. వేమవరంలో హౌస్ అరెస్టు చేశారు. హోం మంత్రి అనిత ఆకివీడులో పర్యటిస్తున్న నేపథ్యంలో పుష్పరాజ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల తొలగించడం దారుణమని, స్థలాలు చూపించకుండా కూల్చడం తగదన్నారు.

రూ. లక్ష విలువైన వస్తువులు చోరీ

పెదపాడు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పనవీడు గ్రామంలో సుమారు రూ.లక్ష విలువైన వస్తువులు చోరీ అయినట్టు పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు. గ్రామానికి చెందిన భావరాజు వెంటరమణ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ కుటుంబంతో సహా అక్కడే ఉంటున్నాడు. అప్పనవీడులోని ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన వచ్చి పరిశీలించి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెండి వస్తువులు, రెండు సోనీ కెమెరాలు, ఒకటి హ్యాండీక్యామ్ దొంగతనం జరిగినట్లుగా సోమవారం ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఐటీడీఏ వద్ద ధర్నా చేస్తున్న గిరిజనులు

మెరుగైన వైద్యం అందించాలని ధర్నా

బుట్టాయగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): పశ్చిమ ఏజెన్సీ మండలాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుతూ సోమవారం కేఆర్ పురం ఐటీడీఏ వద్ద ప్రగతి యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో గిరిజనులు ధర్నా నిర్వహించారు. డివిజన్ నాయకులు టి.బాబురావు, కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ విష జ్వరాలు, సీజనల్ వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు వస్తే సిబ్బంది మెరుగైన వైద్యం అందించకపోవడంతో పేదలు, ఆదివాసీలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న రోగులకు మలేరియా, టైఫాయిడ్, డెంగీ, కామెర్లు వంటి రోగాలకు రక్తపరీక్షలు నిర్వహించాలని, సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని, ఆదివాసీ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, దోమల మందును పిచికారీ చేయించాలని, దోమ తెరలు పంచాలని, 108ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అల్లికాలువ వద్ద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తిచేసి మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం పీవో కె.రాములు నాయక్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టరు జె.సురేష్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సర్పంచ్‌లు కారం లక్ష్మి, కోర్స గంగరాజు, ఎంపీటీసీ కొవ్వాసు గోవిందరాజు, నాయకులు కె.నాగార్జున, పి.రాము, కె.నడిపిరాజు, కారం రాఘవ, ఇక్బాల్, భూషణం, వినోద్ గిరిజనులు పాల్గొన్నారు.



తాగునీటి కోసం మహిళల ఆందోళన

బుట్టాయగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): మంచినీటిని అందించాలని అచ్చియ్యపాలెం దళిత మహిళలు సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకు వద్ద ఆందోళన చేశారు. సమితి జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వారం రోజులుగా మోటారు పాడైపోవడంతో గ్రామస్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి మోటారును బాగుచేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. తిరువీధుల సూరమ్మ, టి.రాజీ, కె.సావిత్రి, కట్టమ్మ, గంగమ్మ, సుమలత పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో 184 మందికి ప్రవేశాలు

నూజివీడు టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): నూజివీడులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలో మిగిలిన ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు గాను మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. మొత్తం 325 మందికి కాల్ లెటర్లు పంపగా 196 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 60 మంది, బాలికలు 124 మంది ప్రవేశాలను పొందినట్టు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. చివరి విడత కౌన్సెలింగ్‌ను ఈ నెల 30న నిర్వహించనున్నట్టు, ఇందుకు సంబంధించిన కాల్ లెటర్లు విద్యార్థులకు పంపినట్టు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్. అమరేంద్రకుమార్ తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బాలాజీ, క్యాంపస్ ఏవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

14 పొగాకు బేళ్ల చోరీపై కేసు నమోదు

టీ.నర్సాపురం, జూలై 28(ఆంధ్రజ్యోతి): పొగాకు బేళ్ల చోరీపై కేసు నమోదు చేసినట్టు ఎస్.ఐ ఎం.జయబాబు తెలిపారు. టి.నర్సాపురం గ్రామానికి చెందిన భూక్యా భాస్కరరావు పొలం కౌలుకు తీసుకుని పొగాకు సాగు చేపట్టారు. కృష్ణాపురం గ్రామ శివారులోని ముళ్లపూడి సుబ్బారావుకు చెందిన పొలంలో 50 బేళ్లు నిల్వ చేయగా ఈ నెల 28న అందులోని 14బేళ్లను దొంగలు అపహరించుకుపోయారు. చుట్టుపక్కల గాలించినా ఆచూకి తెలియరాలేదు. కౌలురైతు భాస్కరరావు ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్.ఐ తెలిపారు.

మతిస్థిమితంలేని వ్యక్తి ఆత్మహత్య

ఏలూరు క్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి): మతి స్థిమితంలేని వ్యక్తి పురుగుల మందు తాగి తీవ్రఅస్వస్థతకు గురై ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దెందులూరు మండలం జోగన్నపాలానికి చెందిన బలుసు సురేశ్(40)కు భార్య, కుమార్తె ఉన్నారు. వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. కొంత కాలం నుంచి సురేశ్ మతి స్థిమితం లేకుండా ఉంటున్నారు.దీంతో సోమవారం పురుగుల మందు తాగి అస్వస్థతకు గురవ్వడంతో ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న సురేశ్ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

రైలు ఢీకొని యువకుడి మృతి



ఏలూరు క్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న యువకుడిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఏలూరు పత్తేబాదకు చెందిన కాలీ సాయికృష్ణ(27)కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒక ప్రైవేటు గూడ్స్ డెలివరీ సంస్థలో పనిచేసి మానేశాడు. వంగాయిగూడెంలో ఉన్న తన తల్లి ఇంటికి వెళ్ళే నిమిత్తం సోమవారం ఉదయం ఏలూరు జ్యూట్‌మిల్లు సమీపంలోని ఓవర్ బ్రిడ్జి కింద రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాలుడి అదృశ్యం.. గంటల వ్యవధిలో గుర్తింపు

ఏలూరు క్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి):అమ్మమ్మ ఇంటికి వెళ్తున్నానని చెప్పిన బాలుడు అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు ఏలూరు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. ఏలూరు వీరపురెడ్డివారి వీధికి చెందిన దాసరి సురేంద్ర కుమారుడు దాసరి రోహన్(13) ఈ నెల 27వ తేదీ రాత్రి అమ్మమ్మ ఇంటికి బయల్దేరాడు. అయితే అమ్మమ్మ ఇంటికి చేరుకోలేదు. చివరకు బాలుడి కోసం ఎంత వెతికినా ఆచూకీ కానరాలేదు. సోమవారం ఏలూరు టూటౌన్ సీఐ కె.అశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే నగరంలోని సీసీ కెమేరాలను పరిశీలించగా బాలుడు పవర్‌పేట రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్టు గుర్తించారు. విశాఖ, విజయవాడవైపు ఉన్న కెమేరాలను పరిశీలించారు. ఒంగోలు వరకూ ఆ బాలుడు ప్రయాణించినట్టు గుర్తించారు. ప్రత్యేక బృందాలను పంపించారు. బాలుడు ఆచూకీ ప్రాథమికంగా గుర్తించామని టూటౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ సోమవారం రాత్రి వెల్లడించారు. ఆ బాలుడిని తీసుకురావడానికి ప్రత్యేక బృందాలను పంపించామన్నారు.

డ్రోన్లతో పోలీసుల ప్రత్యేక నిఘా

▸ బహిరంగంగా మద్యం తాగుతున్న పదిమంది అరెస్టు



డ్రోన్ సాయంతో గుర్తించిన పోలీసులు

ఏలూరు క్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరానికి 20 కిలోమీటర్ల దూరం పరిధిలో ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు పగలు, రాత్రి వేళల్లో డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి తాగినా, పేకాడినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా డ్రోన్ ద్వారా గుర్తించి వెంటనే వారికి అరెస్టు చేస్తున్నారు. ఈ నెల 27వ తేదీ రాత్రి ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఈగల్ టీమ్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. డ్రోన్ సహాయంతో నగరంలో నిఘా పెంచడంతో ఏలూరు సమీపంలోని సత్రంపాడు పరిధిలోని నిర్మానుష్య ప్రదేశాల్లో కొంతమంది మద్యం తాగుతున్నట్లు డ్రోన్ ద్వారా గుర్తించారు. దీంతో ఏలూరు త్రి టౌన్ ఎస్ఐ రాంబాబు, ఈగల్ టీమ్ ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్, హెడ్‌కానిస్టేబుల్ సూర్యచక్ర, సిబ్బంది కలిసి అక్కడకు వెళ్లి పది మందిని అరెస్టు చేసి ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగినా పేకాటలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పగటి వేళ డ్రోన్‌తో పరిశీలన జరుపుతున్నామని, రాత్రి వేళ కూడా నైట్ విజన్ డ్రోన్లు ఏలూరు నగరానికి 20 కిలోమీటర్ల పరిధిలో ఆకాశం నుంచి పరిశీలన చేస్తున్నాయని పోలీసులు తెలిపారు.

విద్యుత్ శాఖ రిటైర్డు ఏఈపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

ఏలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): దెందులూరు మండలం విద్యుత్ శాఖ ఏఈగా పని చేస్తున్న కాలంలో ఏసీబీ వలలో చిక్కిన రిటైర్డు ఏఈ మల్లుల రమేశ్ బాబుపై విచారణకు ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలకృష్ణను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2023 ఫిబ్రవరి 14న అప్పటి విద్యుత్ ఆపరేషన్ ఏఈ మల్లుల రమేశ్ అవినీతికి పాల్పడుతూ ఏసీబీ వలకు చిక్కారు. దీనిపై శాఖాపరమైన విచారణకుగాను ఏలూరు ఏసీబీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి



ఏలూరు క్రైం, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై సోమవారం రాత్రి రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తల నుజ్జునుజ్జయ్యి అక్కడికక్కడే మృతి చెందా డు. ఏలూరు - దెందులూరు మార్గ మధ్యలోని జాతీయ రహదారి పున్నమి హోటల్ సమీపంలో సోమవారం రాత్రి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్టు దెందులూరు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు దాడుటుతుండగా ప్రమాద వశాత్తు ఏదైనా వాహనం ఢీకొని ఉండవచ్చని భావించారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాలను గుర్తించేందుకు జాతీయ రహదారి వెంబడి ఉన్న సీసీ కెమేరాలు పరిశీలిస్తున్నారు.

యువకుడి వివరాలు తెలపండి



ఏలూరు సమీపంలో ఆశ్రం ఆస్పత్రి ఎదురుగా జాతీయ రహదారిపై ఈనెల 27వ తేదీ రాత్రి రోడ్డు దాటుతున్న ఒక యువకుడి(27)ని కారు ఢీకొని వెళ్లిపోయింది. దీంతో ఆ యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. అయితే మృతుడి ఆచూకీ తెలియరాలేదు. వివరాలు తెలిసిన(94407 96604, 94407 96636)వారు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

అత్తిలి, జూలై 28(ఆంధ్రజ్యోతి): అత్తిలిలోని గాంధీ నగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో బండారు లక్ష్మికి చెందిన బంగాళా పెంకుటిల్లు కాలిపోగా ఇంట్లో వస్తువులన్నీ కాలిపోయాయి. లక్ష్మీ భర్త మురళి కూలిపని చేసుకుంటాడు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిగినట్టు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ దశిక వంశీ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తహసీల్దార్ వంశీ తక్షణ సహాయంగా అయిల్ ప్యాకెట్లు, బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ ప్రమాదంలో రూ.40 వేల నగదు కాలిపోగా, రూ.2 లక్షల 50 వేల మేర ఆస్తి నష్టం సంభవించినట్టు తహసీల్దార్ వంశీ తెలిపారు. వీరు కూలి పని చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు.బాధితులకు మండల పరిషత్ అధ్యక్షుడు మక్కా సూర్యచంద్రరావు, టీడీపీ మండలాధ్యక్షులు పోలిశెట్టి చందు, నాయకులు ఆనాల ఆదినారాయణ,అల్లి సత్యనారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, కొరిపల్లి ప్రసాద్, దాసరి నాగరాజు, నల్లూరి సురేశ్ పరామర్శించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న ఐదు వాహనాలు స్వాధీనం

పెదపాడు, జూలై 28(ఆంధ్రజ్యోతి): చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న ఐదు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పెదపాడు ఎస్.ఐ. కట్టా శారదా సతీశ్ పలు చోట్ల సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి రెండు ఐషర్ వాహనాలు, రెండు బొలెరోతో పాటు మరో వాహనాన్ని స్వాధీనం చేసుకు న్నట్టు తెలిపారు. ఆయా వాహనాల్లోని సుమారు 30 వేల కిలోల చికెన్ వ్యర్థాలతో పాటుగా ఐదు వాహనాలను స్వాధీనం చేసుకుని వాహనయ జమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న చికెన్ వ్యర్థాలను గొయ్యి తీసి పూడ్చి పెట్టేలా చర్యలు తీసుకున్నట్టు ఎస్.ఐ సతీశ్ తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

మొగల్తూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): కట్నం కోసం వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు మొగల్తూరు ఎస్ఐ-2 వై.నాగలక్ష్మి తెలిపారు. ఒడుగు వెంకట రమణకు అదే గ్రామానికి చెందిన నాగార్జునతో 2022లో వివాహమైంది. వివాహ సమయంలో పసుపు కుంకుమల కింద రూ. లక్ష నగదును వెంకట రమణ తల్లిదండ్రులు నాగార్జునకు ఇచ్చారు. అయితే ఇటీవల నాగార్జున, తల్లి, తండ్రి, ఆడపడుచు, ఆడపడుచు భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీంతో భర్తతోపాటు నాలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వై.నాగలక్ష్మి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ఉండి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఎన్.ఆర్.పి అగ్రహారం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఉండి- భీమవరం వైపుగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి పెంటయ్య అనే వృద్ధుడిని బలంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వృద్ధుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పాము కాటుతో మహిళ మృతి

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): చనుబండలో సోమవారం పచ్చిగోళ్ళ చిన్న తెరేజమ్మ (42) పాముకాటుతో మృతి చెందింది. విస్సన్నపేట మండలం కొర్లమండకు చెందిన తెరేజమ్మ భర్తతో విభేదాల కారణంగా కుమారుడితో కలిసి చనుబండలో అద్దెకుం టోంది. కుమారుడు చనుబండ హైస్కూల్లో టెన్త్ చదువుతున్నాడు. సోమవారం ఉదయం అద్దె ఇంటి వద్దే తెరేజమ్మను పాముకాటు వేయడంతో విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందింది.

కాలువ ఒడ్డునే పోస్టుమార్టం

ముదినేపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి):పోల్‌రాజ్ ప్రధాన పంట కాల్వలో ముదినేపల్లి మండలం దాకరం గ్రామం వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ఆ మృతదేహానికి సోమవారం ఉదయం ఒడ్డుకు చేర్చి గుడివాడ ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి లారా పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహం ఉబ్బిపోవడంతో ఆసుపత్రికి తరలించే అవకాశం లేక కాల్వ ఒడ్డునే పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్ఐ వీరభద్రరావు కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

దెందులూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): విద్యావ్యాప్తికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ట్రేస్ ఇండియా సంస్థ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని సంస్థ చైర్మన్ దిడ్ల యాంజిలో అన్నారు. సోమవారం పెదవేగి మండలం విజయరాయి(ముత్తనవీడు)లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ హెచ్ఎం డాక్టర్ బి.నిర్మలా కుమారితో కలిసి విద్యార్థులకు ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, టుగెదర్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు అందజేశారు. స్థానిక టీడీపీ నాయకులు నాని, శ్రీను, దిడ్ల యాంజిలో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

దెందులూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పరిరక్షించడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని దెందులూరు నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. సోమవారం కళాశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కాలేజీలో కరస్పాండెంట్ నూకరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గోదావరిలో చేపల వేటకు, కలప సేకరణకు వెళ్లవద్దు

పోలవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): గోదావరిలో చేపల వేట, కలప సేకరణపై సోమవారం పోలవరం పోలీసులు స్థానిక మత్స్యకారులకు అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి వరద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆదివారం కలప సేకరణకు వెళ్లిన పడవ బోల్తాపడగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదనే సమాచారం అందిన మేరకు పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ మత్స్యకారులకు పోలవరం పోలీస్ స్టేషన్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గోదావరి వరద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రాజెక్టు ప్రాంతం సున్నితమైన భద్రతా పరిధిగా మత్స్యకారులు చేపల వేటకు, కలప సేకరణకు వెళ్ళరాదన్నారు. అలా వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా టచ్‌ఫోన్లు పంపిణీ

ఏలూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఉత్తీర్ణులైన ఎనిమిది మంది బధిర విభిన్న ప్రతిభావంతులకు రూ.1.52 లక్షల విలువైన టచ్ ఫోన్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందజేశారు. కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఒక్కొక్కటి రూ.19 వేలు విలువ చేసే రూ.1.52 లక్షల విలువైన టచ్ ఫోన్లు అందజేశారు. జేసీ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్‌కుమార్ పాల్గొన్నారు. రేషన్‌కార్డు కలిగి ఉండి 18 ఏళ్లు, ఆపై వయస్సు పెరిగిన, 40 శాతం వైకల్యం కలిగిన బధిర విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా టచ్ ఫోన్లు అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలంటూ నిరసన

ఏలూరుకార్పొరేషన్/చింతలపూడి, జూలై 28(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ సీపీఎం ఏలూరు జిల్లా సెంటర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పత్తేబాద డీమార్ట్ సెంటర్‌లో సోమవారం సీపీఎం నాయకులు నిరసన చేపట్టారు. స్మార్ట్ మీటర్లు వద్దని కోరుతూ ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదానీతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తూ ప్రజల నుండి అధికంగా విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆగస్టు 1, 2, 3 తేదీల్లో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపడతామని, 5వ తేదీన అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఎస్.సత్యనారాయణ, ఎ.శ్యామలరాణి, పి.ఆదిశేషు పాల్గొన్నారు. చింతలపూడి పాతబస్టాండ్‌లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించారు. వామపక్ష నాయకులు పాండురంగారావు, టి.బాబు మాట్లాడుతూ విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానానికి వ్యతిరేకంగా ఆగస్టు 5న జరిగే విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. లోక్‌సత్తా నాయకులు సర్వేశ్వరరావు, ఆర్.వి.సత్యనారాయణ, జోషి, కంచర్ల గురవయ్య పాల్గొన్నారు.



బీజేపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కామినేని, నరేంద్ర, చౌదరి

బీజేపీ అభివృద్ధికి కష్టపడి పనిచేయండి

బీజేపీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వక్తలు

ఏలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): బీజేపీ కార్యవర్గంలోకి ఎన్నికైన వారంతా రాబోయే రోజుల్లో పార్టీకి కష్టించి స్వచ్ఛందంగా పనిచేయాలని, లేకపోతే మూడేళ్లలో మీ స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి నరేంద్ర ప్రకాష్ సున్నితంగా హెచ్చరించారు. కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా బీజేపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సం అశోక్ నగర్‌లోని ఒక కన్వెన్షన్ హాల్లో పార్టీ అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ కిషోర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తపన చౌదరీ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ పార్టీ కోసం బాధ్యతగా పనిచేసే వారికి పదవులు ఇచ్చామన్నారు. జిల్లాలో ఇటీవల నూతనంగా ఏర్పాటైన పాలకవర్గంలో ఏడుగురు ఉపాధ్యక్షులు, ముగ్గురు జిల్లా కార్యదర్శులు దుర్గా నివాస్, సత్యనారాయణ, గాది రాంబాబులతో పాటు కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణం చేశారు. బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ కట్నేని లక్ష్మీప్రసాద్ కొరళ్ల సుధాకర్ కృష్ణ, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శరణాల మాలతీరాణి, నూజివీడు ఏఎంసీ చైర్మన్ కుంపటి అరుణ పాల్గొన్నారు.

మార్గదర్శకం మీ ఇష్టం!

(5వ పేజీ తరువాయి)

వేసుకుంది. పీ-4లో ఉపాధ్యాయులను మార్గదర్శకులుగా రిజిస్టర్ చేయించాలంటూ జిల్లా విద్యాశాఖ గత శుక్రవారం రూపొందించిన ఉత్తర్వులు ఎంఈవోలకు, ఇతర విద్యాధికారులకు పంపలేదని, ఈలోగానే ఎవరో వాటిని బయటకు లీక్ చేయడంతోనే సమస్య వచ్చిపడిందని జిల్లా అధికారులు తనకు వివరణ ఇచ్చారని ఎమ్మెల్సీ గోపిమూర్తి తెలిపారు. ఇదే విషయమై వైరల్ అయినట్టుగా చెబుతున్న ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డీఈవోను ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారని ఎమ్మెల్సీ వివరించారు. కాగా పాఠశాల విద్యాశాఖకు సంబంధంలేని కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను విద్యాశాఖ అనుమతిలేకుండా భాగస్వాములను చేయరాదంటూ అన్ని జిల్లాల కలెక్టర్లకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సూచనలు జారీచేశారు.

అమ్మో.. ఆగస్టు!

(5వ పేజీ తరువాయి)

రాబట్టుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఆరు వేలకు పైగా దరఖాస్తులు అందాయి. వాటిల్లో 1,100 వరకు తిరస్కరణకు గురయ్యాయి. వీలైతే ఆగస్టులోనే దీనికి నాంది పలికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే పలుమార్లు జిల్లాస్థాయిలో సమీక్షలు పూర్తి చేశారు. మరోవైపు ఇప్పటికే పూర్తైన ఇళ్లను పేదలకు అప్పగించేందుకు రంగం సిద్ధమవుతోంది. జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా పక్కా ఇళ్లు మంజూరైతే గత ప్రభుత్వం తప్పిదాల కారణంగా వీటిలో 10 శాతం కూడా పూర్తి కాలేదు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలోనే అన్నీ కలిపి 35 వేల పైబడి పూర్తైనట్లైంది. దీనికితోడు టిడ్కో ఇళ్లకు మోక్షం ప్రసాదించాలని, అది కూడా ఆగస్టులోనే పూర్తి చేయాలనే ఇంతకు ముందు భావించారు. సాధ్యాసాధ్యాలను మరోసారి సమీక్షించి వీలైతే ఆగస్టులో లేదా దసరా నాటికి గృహ ప్రవేశాలకు అవకాశం ఇవ్వవచ్చని భావిస్తున్నారు. వీటితోపాటు భర్తను కోల్పోయి పింఛను కోసం ఎదురుచూస్తున్న వితంతువులకు పింఛన్ల మంజూరు, ఇంకా జమ కాని తల్లికి వందనం సొమ్ముల కోసం ఎదురు చూస్తున్న అర్హులకు సొమ్ములు జమ చేయడం వంటివి ఆగస్టులోనే కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

ఈ వంతెనకు ఏమైంది ?

(5వ పేజీ తరువాయి)

216 జాతీయ రహదారిపై చించినాడ బ్రిడ్జిపై నుంచి నరసాపురం మీదుగా రాకపోకలు సాగిస్తాయి. చించినాడ నుంచి భీమవరం మండలం లోసరి వరకు రేయింబవళ్లు వాహనాల రద్దీ కనిపించేది. వందలాది వాహనాల రాకపోకలతో చిరు వ్యాపారులకు ఉపాధి లభించేది. మూడు రోజుల నుంచి భారీ వాహనాలకు మినహా బైక్‌లు, ఆటోలు, కార్లు వంటి చిన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. పశ్చిమ నుంచి కోనసీమ జిల్లాల మధ్య భారీ వాహనాలను రావులపాలెం మీదుగా మళ్లించారు. కోనసీమ జిల్లా నుంచి భీమవరం, నరసాపురం కాలేజీలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో మాదిరి భారీ వాహనాలు విజయవాడ మీదుగా తరలి వెళుతున్నాయి. కొన్ని నరసాపురం, రావులపాలెం మీదుగా వెళుతున్నాయి. వాహనాలకు ఒక్కసారిగా బ్రేక్ పడడంతో రోడ్లన్నీ వెలవెలబోతున్నాయి.

మరమ్మతులకు మూడు నెలలు..! : మచిలీపట్నంలోని 216 జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షణలో సుమారు రూ.5 కోట్ల అంచనాతో మరమ్మతు పనులు చేపట్టారు. మూడు నెలలపాటు జరిగే పనులు ప్రారంభదశలో భారీ వాహనాల రాకపోకలు నిలిపివేశారు. పూర్తిస్థాయి పనులు చేపట్టగానే మొత్తం రాకపోకలు నిలిపివేయనున్నారు. చించినాడ బ్రిడ్జి నిర్మాణానికి ముందుకు కోనసీమ ప్రాంతాలకు వెళ్లడానికి నరసాపురం, యలమంచిలి, దొడ్డిపట్ల, కోడేరు ప్రాంతాల్లో గోదావరిపై పడవలు దాటాల్సి వచ్చేది. వంతెన మరమ్మతు నేపథ్యంలో అదే పరిస్థితి పునరావృతమైంది.

సుపరిపాలనతో ప్రజలు సంతృప్తి

ఏలూరుటూటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఏడాది కూటమి పరిపాలనతో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే చంటి అన్నారు. 27వ డివిజన్ కంద్రిక గూడెంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే చంటి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ ఇన్‌చార్జి వై. శివ, కో-ఇన్‌చార్జి బి.వెంకట్రావు, క్లస్టర్ ఇన్‌చార్జి నాగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, కోనేరు పద్మ, ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.

● పెదపాడు: కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే చింతమనేని అన్నారు. పెదపాడు మండలం కొత్తూరు, కొత్త ముప్పర్రు గ్రామాల్లో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని పాల్గొని ఆయా గ్రామాల్లో పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, రాంప్రసాద్, బొప్పూడి కాశీబాబు, గుత్తా అనిల్,

ఇంటింటా ఎమ్మెల్యేల విస్తృత ప్రచారం

మోరు శ్రావణి, మరడాని రవి, మందపాటి వెంకటేశ్వరరావు, కొత్తూరు చినబాబు, దన్నె ఆశోక్ పాల్గొన్నారు.

● కామవరపుకోట: ఆడమిల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు సోమవారం కోలాహలంగా నిర్వహించారు. సర్పంచ్ గూడపాటి కేశవరావు మిత్రబృందం ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ఆరా తీశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలంతా ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చని తెలిపారు. టీడీపీ నాయకులు నరాల రామకృష్ణ, కాట్రు విశ్వేశ్వరరావు, తానేటి సత్తయ్య, మద్దిపాటి నాగ వెంకట సత్యనారాయణ, మద్దిపాటి రామ్మోహన్‌రావు, రాణిమేకల మోహన్‌రావు, తూంపాటి అబ్రహం, జువ్వాల మాణిక్యాలరావు, బొప్పన త్రినాథరావు, పారేపల్లి వేణు పాల్గొన్నారు.

● చింతలపూడి:నగర పంచాయతీలో ఆంథోనినగర్, ఆర్‌కె నగర్‌లలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంటింటా నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. తాటి అప్పారావు, కె.రమేశ్, నత్తా రవి, కె.హరి, ప్రసాదరావు పాల్గొన్నారు.

● ఏలూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లింగపాలెం మండలం రంగాపురం సర్పంచ్ ముసునూరి రాము పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రెయినేజీలు మెరుగుపడ్డాయని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్‌లు మరెన్నో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు.



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చంటి

కాలువలో పూడిక తొలగింపు

ఏలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం పంట కాలువలను పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్క పెరిగి సాగు నీటికి అంతరాయం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి కాలువలకు మహర్దశ కలిగింది. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో నీటి సంఘం అధ్యక్షుడు మోరంపూడి వరప్రసాద్ లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలోని పాలవాగు సప్లై చానల్ పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ కాలువల పూడికతీతపై ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతాలకు సాగు నీరు చేరేలా చెయ్యడమే లక్ష్యమన్నారు. పాతూరి శ్రీనివాసరావు, చెరువుగట్టు రామ్మోహన్‌రావు, గజ్జా వెంకటేశ్వరరావు, గారపాటి సాయి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

టి.నర్సాపురం, జూలై 28(ఆంధ్రజ్యోతి):సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని జనసేన పార్టీ మండలాధ్యక్షులు అడపా నాగరాజు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో గుండేరాజుకు రూ.75 వేలు, టి.నర్సాపురంలో షేక్ మహ్మద్ అలీసాహెబ్‌కి రూ.40 వేలు, సీఎం సహాయనిధి చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. సి.హెచ్.నవీన్, కంపసాటి రమేశ్,పాలేటి సత్యనారాయణ, కొరివి శ్రీకాంత్, జయరాజు, పలగాని పోతురాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): చాటపర్రు సెక్షన్ 33 కేవీ గుడివాక లంక సబ్ స్టేషన్ పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పథకంలో క్రొత్త 33 కేవీ లైన్ ఏర్పాటు కారణంగా మంగళవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొక్కిరాయిలంక, పైడిచింతప్పాడు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేఎం అంబేడ్కర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

పదోన్నతికి సర్టిఫికెట్ల పరిశీలన

ఏలూరుసిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): జడ్పీ కార్యాలయం పరిధిలో అర్హులైన 10మంది ఆఫీస్ సబార్డినేట్లకు పదోన్నతి కల్పించేందుకు వారి సర్టిఫికెట్లను సోమవారం జడ్పీ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా పదోన్నతికి అర్హత సాధించిన సిబ్బంది జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ పదోన్నతి ద్వారా ఉద్యోగ భద్రత, వారిలో సేవా ఉత్సాహం, బాధ్యతలు పెరుగుతాయని, అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి సమయానుకూలంగా పదోన్నతులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీ-4ను ఆదర్శవంతంగా చేపట్టాలి

ఉంగుటూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు పీ-4 పథకాన్ని ఆదర్శవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో జి.రాజ్ మనోజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో పీ-4 ప్రాధాన్యతను వివరించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ వైపూర్ణచంద్ర వర ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంటు అంజిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలి

బుట్టాయగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): కె.ఆర్.పురం ఐటీడీఏలో ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసీ సంఘాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి, జీవన విధానాలపై సమాజంలో అవగాహన అవసరమన్నారు. పీవో కె. రాములు నాయక్, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అర్జీలపై తహసీల్దార్ సమీక్ష

దెందులూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరితో ఇంటిస్థలం, నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేయించాలని తహసీల్దార్ బత్తుల సుమతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం డిప్యూటీ తహసీల్దార్ అంతర్వేది శ్రీనివాసరావు, ఆర్ఐ హేమలత, సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులతో తహసీల్దార్ సమీక్ష నిర్వహించారు. సుపరిపాలనలో వచ్చిన అర్జీలు పరిష్కారించాలన్నారు.

బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి



వేలేరుపాడులో అర్జీ అందజేస్తున్న కార్మికులు

ఏలూరుకార్పొరేషన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఐటీయూసీ నాయకులు రెడ్డి శ్రీనివాసడాంగే, పి.కిషోర్, బండి వెంకటేశ్వరరావులు తహసీల్దార్ గాయత్రి దేవికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. యూనియన్ నాయకులు ఎ.అప్పలరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, కడుపు కన్నయ్య, యర్రా వెంకటేశ్వర్లు, బుగ్గల ప్రభాకర్, బి.జగన్నాథరావు, సుబ్బారావు, ఎ.సీతారాంబాబు, రంగ, కిరణ్ పాల్గొన్నారు.

● చింతలపూడి: భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ చింతలపూడి తహశీల్దార్ డి.ప్రమద్వరకు కార్మిక సంఘ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమ బోర్డులో ఉన్న నిధులు ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో వసంత, ఎస్.కె.సుబాని, టి.బాబు, కృష్ణ ఉన్నారు.

● కుక్కునూరు: భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని ఏఐటీయూసీ కుక్కునూరు మండల కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుక్కునూరులో సోమవారం భవన నిర్మాణ కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ రమేశ్ బాబుకు వినతిపత్రం అందజేశారు.వరకా శ్యామలా, కే.సాంబయ్య, మహేశ్, రాజేశ్, సంపత్, వలి పాల్గొన్నారు.

● వేలేరుపాడు: ప్రస్తుత కాలంలో భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. కారం దారయ్య మాట్లాడుతూ బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఎస్.కె.కలీం, రాజేశ్, చంటి, సూరిబాబు, కార్మికులు పాల్గొన్నారు.



ఎస్పీతో మాట్లాడుతున్న మహిళ రమ్యశ్రీ

కుమార్తె కాపురం నిలబెట్టిన ఎస్పీకి కృతజ్ఞతలు

ఏలూరుక్రైం, జూలై 28(ఆంధ్రజ్యోతి):అల్లుడు, కుమార్తెల మధ్య మనస్పర్థలు రావడంతో ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామానికి చెందిన తల్లి రమ్యశ్రీ వద్దే కుమార్తె లక్ష్మీప్రియ ఉంటోంది. తన కుమార్తె కాపురం నిలబెట్టాలని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో రమ్యశ్రీ ఎస్పీని ఆశ్రయించింది. ఎస్పీ ఆదేశాల మేరకు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో లక్ష్మీప్రియకు, ఆమె భర్తకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిద్దరినీ ఒక్కటి చేశారు. దీంతో లక్ష్మీప్రియ తల్లి రమ్యశ్రీ సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి తన కుమార్తె కాపురం నిలబెట్టినందుకు ఎస్పీకి, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



జ్వరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విష జ్వరాల పట్ల అవగాహన

ద్వారకాతిరుమల/టి.నర్సాపురం,జూలై 28(ఆంధ్రజ్యోతి): దోమల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు అన్నారు. మండలంలోని నారాయణపురంలో ఆయన ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రజలకు విషజ్వరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఇంట్లోను, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆరోగ్యసిబ్బంది సత్యనారాయణ, శబరిబాబు, రామకృష్ణ, స్వరూప, సుజాత, విజయలక్ష్మి, గౌరి పాల్గొన్నారు. విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టి.నర్సాపురం సచివాలయం-2 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.నాగబాబు తెలిపారు. రుద్రకోటరాజుగూడెం, కాపుగూడెం గ్రామాల్లో జాతీయ డెంగీ నివారణ మాసోత్సవం నేపథ్యంలో మండల వైద్యాధికారిణి కల్పనారాణి ఆదేశాలతో సోమవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఎవరైన జ్వరాల బారినపడితే ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మానవ అక్రమ రవాణా హేయం

ఏలూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరముందని క్రాఫ్ సంస్థ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ జె.సూరినాయుడు, డబ్ల్యూ జి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న రాయుడు సుబ్బారావు

హరిశ్చంద్ర ప్రసాద్ జయంతి

జంగారెడ్డిగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ అధినేత, దివంగత ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ 105వ జయంతిని తాడువాయిలోని ది ఆంధ్రాసుగర్స్ లిమిటెడ్ యూనిట్-2లో నిర్వహించారు. ఫ్యాక్టరీ ఇన్‌చార్జి రాయుడు సుబ్బారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

కోతుల ఆగడాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

పోలవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి): కోతుల ఆగడాలపై పోలవరం వర్తక వాణిజ్య సంఘం నాయకులు సోమవారం పోలవరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. వర్తక సంఘం నాయకులు నాళం గాంధీ, రేషన్ డీలర్ల సంఘం నాయకులు పెరుమాళ్ల బాబు ఆధ్వర్యంలో తహసీల్దారు సాయిరాజు, ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబులకు ఫిర్యాదు చేశారు. నాళం గాంధీ మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని వ్యాపారాలకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. ఇటీవల కోతుల దాడిలో గాయపడ్డ ఒక వైశ్యుడు విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. అధికారులు స్పందించి కోతుల్ని పట్టించి దూరంగా అడవులలో వదిలిపెట్టాలని కోరారు. చోడిశెట్టి రాంబాబు, వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి

ఏలూరుకార్పొరేషన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో చాలా చోట్ల రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఏలూరు నుంచి పెదపాడుకు వెళ్లే రోడ్డు, జంగారెడ్డిగూడెం రోడ్డు, చింతలపూడి రోడ్డు, టి.నర్సాపురం రోడ్డు, జీలుగుమిల్లి నుండి మక్కినవారిగూడెం వెళ్ళే రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. ఆడమిల్లి వద్ద ఇటీవల కుంగిన చిన్న వంతెన వద్ద రోడ్డు నిర్మించాలని కోరారు.

సీలింగ్ భూములను పేదలకు పంచాలి

జంగారెడ్డిగూడెం, జూలై 28(ఆంధ్రజ్యోతి): పంగిడిగూడెంలో ఉన్న 200 ఎకరాల సీలింగ్ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డి.రంగనాథం, మడకం రామన్న, మందపల్లి రాజు, ఎం.వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆందోళన

చింతలపూడి, జూలై 28(ఆంధ్రజ్యోతి): స్థానిక లిటిల్ ఫ్లవర్ ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థులు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ ఈ కళాశాల గతంలో ఫైర్‌స్టేషన్ వెనుక భవనంలో ఉందని, ఆ భవనానికి అద్దె చెల్లించడంలేదని యజమాని తాళాలు వేయడంతో కళాశాల చైర్మన్ విద్యార్థులకు దారి చూపకుండా వదిలేశారని, దీంతో తల్లిదండ్రులు చైర్మన్‌పై ఒత్తిడి తీసుకురావడంతో మరో చోట తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం చైర్మన్ జాడ లేదని, మున్ముందు విద్యార్థులు, సర్టిఫికెట్‌ల పరిస్థితి ఆందోళనగా ఉందన్నారు. ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం 60మంది విద్యార్థులు ఉన్నారని, తరగతులు సక్రమంగా నిర్వహణ జరగడంలేదని, కనీస వసతులు కూడా లేవన్నారు. దీనికి కారణమైన కళాశాల చైర్మన్ వెంకట్ సింగ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

వీఎస్ఎస్‌లను పునరుద్ధరించాలి

ఏలూరు రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితిని పునరుద్ధరించాలని, కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేదలు గత 20 సంవత్సరాలుగా కొండగూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలు నాటారని వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంపర్ట్ 225లో అటవీ బంజరును కామవరపుకోటకు చెందిన వివిధ కులాల పేదలు తప్ప నరికి మొక్కలు నాటి పెంచుతున్నారన్నారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్.ఎస్ లేదని, పేదలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డీఎఫ్‌ఓకు తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

ఎమ్మెల్యే ధర్మరాజుపై అసత్య ప్రచారం సరికాదు

నిడమర్రు జూలై 28(ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుపై సోషల్ మీడియా వేదికగా చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని జనసేన పార్టీ నిడమర్రు మండల కన్వీనర్ నిమ్మల దొరబాబు, భువ్వనపల్లి గ్రామాధ్యక్షులు అల్లుమోలు అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం భువ్వనపల్లిలో జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో నిమ్మల దొరబాబు, అల్లుమోలు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తాను కష్టపడి సంపాదించుకున్న సొమ్మునే శ్రీలక్ష్మీనారాయణ ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా, ద్వారకా తిరుమల నడక భక్తులకు ఉచిత భోజన వసతి, విశ్రాంత మందిరం నిర్మించారన్నారు. విషప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమావేశంలో ఉంగుటూరు ఏఎంసీ డైరక్టర్ అల్లుమోలు దానయ్య, తన్నీడి విజయ్ కుమార్, సంకు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీవారి చాత్మార్ ఉత్సవం

ద్వారకాతిరుమల, జూలై 28 (ఆంధ్రజ్యోతి): తొళక్కం వాహనంపై ఉభయ నాంచారులతో కొలువుదీరిన చిన్న తిరుమలేశుడు సోమవారం రాత్రి క్షేత్రపుర వీధుల్లో ఊరేగారు. అట్టహాసంగా జరిగిన ఈ చాత్మార్ సేవ భక్త జనులకు నేత్ర పర్వమైంది. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం మేళతాళాలు, డోలు సన్నాయి వాయిద్యాల నడుమ స్వామివారు కొలువుదీరిన వాహనాన్ని గ్రామంలో ఊరేగించారు. ప్రతి ఇంటి ముంగిట భక్తులు శ్రీవారు. అమ్మవార్లకు హారతులు పట్టారు.



పల్లకీపై ఊరేగుతున్న స్వామి వారు

ఉంగుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

ఉంగుటూరు, జూలై28(ఆంధ్రజ్యోతి):నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆర్అండ్‌బీ సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయరత్నం ఎమ్మెల్యే ధర్మరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ రహదారులు, నారాయణపురం వంతెనల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు, నిధులు మంజూరు అంశంపై చర్చించారు. అనంతరం నాలుగు మండలాల ఏపీఎంలతో సమావేశమై క్లస్టర్ వీవోఏ పోస్టుల ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖాధికారులను ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్అండ్‌బీ, విద్యాశాఖ, వెలుగు, పలు శాఖాల అధికారులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

ఆగిరిపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కొరత లేదని రైతులెవ్వరూ అధైర్యపడొద్దని మండల వ్యవసాయాధికారిణి జె. భవాని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరినాట్లు సమయంలో యూరియా కొరత లేదని మండలంలోని రిటైల్ డీలర్లు వద్ద 36,850 మెట్రిక్ టన్నులు, సొసైటీల వద్ద 38,620 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

లార్వా ధ్వంసంతో డెంగీకి చెక్

నూజివీడు టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలవని నూజివీడు సబ్ యూనిట్ హెల్త్ ఆఫీసర్ ఎలమంద అన్నారు. నూజివీడు పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో కలిసి డెంగీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లార్వాను నాశనం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సబ్ యూనిట్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్యులేరీ?

- మూతపడిన భాస్కరరావుపేట ఆస్పత్రి
- సానారుద్రవరం వైద్యశాలదీ అదే తీరు
- పశువులకు వైద్యం అందక రైతుల పాట్లు



శిథిలావస్థలో సానారుద్రవరం పశువైద్యశాల



మూతపడిన భాస్కరరావుపేట పశువైద్యశాల

కలిదిండి, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలో సానారుద్రవరం, భాస్కరరావుపేట పశువైద్యశాలల్లో రెగ్యులర్ వైద్యాధికారులు లేక పశువుల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్లుగా ఇన్‌చార్జ్ వైద్యాధికారులే పశువులకు వైద్య సేవలందిస్తున్నారు. భాస్కరరావుపేట పశువైద్యశాలలో పర్మినెంట్ డాక్టర్‌తో పాటు వెటర్నరీ అసిస్టెంట్ కూడా లేకపోవటంతో మూతపడింది. అప్పుడప్పుడు కలిదిండి పశువైద్యశాల వైద్యులు ఇక్కడ పశువులకు వైద్య సేవలం దిస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నా వైద్యుల కొరత వేధిస్తోంది.

సానారుద్రవరంలో...

ఇక సానారుద్రవరం పశు వైద్య శాలలో నాలుగేళ్లుగా పర్మినెంట్ వైద్యాధికారి లేక కొరుకొల్లు పశు వైద్యాధికారి ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో గేదెలు, గొర్రెలు, మేకలు అధికంగా ఉండటంతో వైద్య సేవలు పూర్తిగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వెటర్నరీ అసిస్టెంట్ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్నారు. వైద్యశాల శిథిలావస్థకు చేరి కొద్దిపాటి వర్షానికే స్లాబ్ లీకై మందులు తడిచిపోతున్నాయి. మండలంలో ఆవులు, గేదెలు సుమారు 12 వేలు, గొర్రెలు, మేకలు 9 వేల వరకు ఉన్నాయి. పశు సంపద ఎక్కువగా ఉన్నా పర్మినెంట్ వైద్యులు లేక పశువులకు వ్యాధులు సంభవించినప్పుడు సరైన వైద్యం అందక పశుపోషకులు అల్లాడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పర్మినెంట్ పశువైద్యాధికారులను నియమిం చాలని రైతులు కోరుతున్నారు.



మూడేళ్లుగా శాశ్వత వైద్యులు లేరు

భాస్కరరావుపేట పశువైద్యశాలలో మూడేళ్లుగా పర్మినెంట్ వైద్యాధికారి, సిబ్బంది లేక మూతపడింది. అప్పుడప్పుడు ఇన్‌చార్జ్ వైద్యాధికారి వెటర్నరీ అసిస్టెంట్లు వచ్చి వెళ్తున్నారు. పశువులకు సక్రమంగా వైద్యసేవలందించటం లేదు. సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు.

– మంతెన సుబ్బరాజు, రైతు, భాస్కరరావు పేట



నూతన భవనం నిర్మించాలి

నాలుగేళ్లుగా పర్మినెంట్ వైద్యాధికారి లేక పలు ఇబ్బందులు పడుతున్నాం. భవనం శిథిలా వస్థలో ఉండటంతో పశు వైద్యశాలకు వెళ్లటానికి రైతులు భయాందోళన చెందుతున్నారు. కొద్దిపాటి వర్షానికే స్లాబ్ లీకై మందులు తడిసిపోతున్నాయి. నూతన భవనం నిర్మించి పర్మినెంట్ వైద్యుడిని నియమించాలి.

-మున్న భగవాన్లు, పశువుల రైతు, సానారుద్రవరం

విశ్రాంత సైనికుడికి సన్మానం



కైకలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): దేశ సరిహద్దుల్లో సైనికులు అహర్నిశలు శ్రమించడం వల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారని హెచ్‌ఎం కంబాల సత్యనారాయణ అన్నారు. సోమవారం కైకలూరు మండలం రామవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా విశ్రాంత ఆర్మీ సైనికుడిని సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కార్గిల్ యుద్ధానికి గల కారణాలు, పాకిస్తాన్‌తో భారత్ ఆర్మీ ఎన్ని రోజులు యుద్ధం చేసిందో వివరించారు. యుద్ధంలో భారత్ గెలుపొందడంతో కార్గిల్ విజయోత్సవ దివస్‌గా నామకరణం చేశారన్నారు. స్కూల్ చైర్మన్ గూట్ల మణి, టీడీపీ నాయకులు తాళ్ళూరి రమేష్, తాళ్ళూరి రఘురాం, ఎం. ప్రభాకరరావు, జక్కుల విజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ బూత్ ఇన్‌చార్జిలకు సన్మానం



చాట్రాయి బూత్ ఇన్‌చార్జి మణికంఠను సన్మానిస్తున్న గన్ని వీరాంజనేయులు

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నూరు శాతం ఫలితాలు సాధించిన చాట్రాయి గ్రామానికి చెందిన టీడీపీ బూత్ ఇన్‌చార్జిలు కంపసాటి మణికంఠ, కోట జోషి, మొండ్రు స్వాతి, కాలసాని రమేష్‌లను ఆదివారం పోలవరంలో గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ ఘనంగా సన్మానించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా బూత్ ఇన్‌చార్జిలు పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని నేతలు ఉద్బోధించారు.

కార్మికుల సంక్షేమానికి కృషి : కామినేని

కైకలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): సౌండ్ అండ్ లైటింగ్, షామియానా, డెకరేషన్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం కైకలూరు మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గ సౌండ్, లైటింగ్, షామియానా, డెకరేషన్ ఓనర్స్ వర్కర్స్ అసోసియేషన్ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడుతూ లైటింగ్, షామియనా వర్కర్స్ సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వర్కర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఎంపీపీ అడవి కృష్ణ, శివ, వసుంధర మురళీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

ముసునూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు ఆరోపించారు. త్వరితగతిన అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వీఆర్వో ప్రజ్ఞకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ కార్డులు లేకపోవడం వల్ల పంట రుణాలు, పంటల బీమా వర్తింప చేయడం లేదని, ఈ-పంట నమోదు కూడా చేయడం లేదన్నారు. ప్రకృతి విపత్తులవల్ల పంటలు నష్టపోయినప్పుడు అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల పరిహారం కూడా కౌలు రైతులకు అందటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కౌలు రైతులకు అదుకోవాడానికి కౌలు గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరారు.



చార్ మజుందార్‌కు ఘన నివాళి

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): నక్సల్‌బరి ఉద్యమ నేత చార్ మజుందార్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని చిత్తపూరు గ్రామంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. హరనాథ్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో ఎన్డీఏ పాలనలో విప్లవ కారులపైనా, ప్రజాస్వామ్యంపైనా దాడులు జరగటం దారుణమన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చాట్ల బాబూరావు, నాయకులు వెంకటేశ్వరరావు, నల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా భూ రీ సర్వే

కలిదిండి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా భూ రీ సర్వే నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. సోమవారం వెంకటాపురంలో రీ సర్వేపై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వెంకటాపురం, కాళ్లపాలెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని భూ రీ సర్వే ప్రణాళికాబద్ధంగా చేశామన్నారు. భూముల ఎల్‌పీఎం నంబర్లు పక్కాగా ఉంటాయన్నారు. రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా రికార్డులు తయారు చేస్తున్నామన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు, సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దంటూ సీపీఎం ధర్నా

ఆగిరిపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజు డిమాండ్ చేశారు. సోమవారం నెక్కలం గొల్లగూడెంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌స్టేషన్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి సభ్యుడు శివనాగరాజు, మండల నాయకులు నరేష్ సామియేలు, రవీంద్ర, రాధాకృష్ణ, నల్లమోతు నవీన్, సీఐటీయూ ఆగిరిపల్లి మండల కార్యదర్శి ఆర్. చంటి, సుందరం, శివ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో హీల్ విద్యార్థుల ప్రతిభ

ఆగిరిపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో జరిగిన సీబీఎస్‌ఈ క్లస్టర్ సెవెన్ అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీల్లో హీల్ ప్యారడైజ్ స్కూల్ విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ లతా చౌదరి తెలిపారు. హీల్ సంస్థ సీఈవో కూరపాటి అజయ్‌కుమార్, వైస్ ప్రిన్సి పాల్ ఎం. హరీష్, పీఈటీ నాగరాజు క్రీడాకారులను అభినందించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	232
చికెన్ స్కిన్‌లెస్	242

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

స్కూల్ ఆవరణలో మురుగునీటి సమస్యపై మంత్రికి మొర

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): తుమ్మగూడెం దళితవాడలో ఇళ్ల నుంచి మురుగునీరు స్కూల్ ఆవరణలో చేరి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని, సమస్య పరిష్కరించాలని గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి ఎదుట గ్రామస్థులు గోడు వెళ్ళబోసుకున్నారు. ఆదివారం పోలవరం వెళుతున్న మంత్రిని గ్రామస్థులు ఆపి సమస్య వివరించారు. డ్రెయిన్ ఆక్రమించి ప్రహరీ నిర్మించటం వల్ల మురుగునీరు స్కూల్ వంట షెడ్డు పక్కన ఆగిపోతున్నదని, అపరిశుభ్రత తాండవించి ఈగలు పిల్లలు తినే మధ్యాహ్న భోజనంపై వాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వారం లోగా సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి నాగరాజును ఆదేశించారు. ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షుడు మొలుగుమాటి రవిరామ్, క్రాంతికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పోతనపల్లిలో సుపరిపాలన

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతనపల్లిలో సోమవారం టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు ధరావతు భాస్కరరావు, నాయకులు కొసరాజు సుబ్బారావు (అబ్బులు), తుమ్మలపల్లి సుధాకరరావు, పాపారావు, రాము, మల్లికార్జునరావు, హనుమంతు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కాలువల్లో చెత్త తొలగింపు

కైకలూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): కాలువల్లో చెత్త తొలగింపు పనులను వేగవంతంగా నిర్వహించి శివారు ప్రాంతానికి నీరు అందిస్తామని డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు అన్నారు. సోమవారం కైకలూరు మండలం వదర్లపాడు గ్రామంలో పంటకాలువల్లో చెత్తతొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలతో ఎక్కడికక్కడే కాలువల్లోని చెత్తను తొలగిస్తున్నామని కాలువ శివారు ప్రాంతం వరకు అభివృద్ధి పనులను చేపట్టి నీటిని అందిస్తామన్నారు. సాగునీటి సంఘాల సభ్యులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

మార్గదర్శకం మీ ఇష్టం!

(5వ పేజీ తరువాయి)

వేసుకుంది. పీ-4లో ఉపాధ్యాయులను మార్గదర్శకులుగా రిజిస్టర్ చేయించాలంటూ జిల్లా విద్యాశాఖ గత శుక్రవారం రూపొందించిన ఉత్తర్వులు ఎంఈవోలకు, ఇతర విద్యాధికారులకు పంపలేదని, ఈలోగానే ఎవరో వాటిని బయటకు లీక్ చేయడంతోనే సమస్య వచ్చిపడిందని జిల్లా అధికారులు తనకు వివరణ ఇచ్చారని ఎమ్మెల్సీ గోపీమూర్తి తెలిపారు. ఇదే విషయమై వైరల్ అయినట్టుగా చెబుతున్న ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డీఈవోను ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారని ఎమ్మెల్సీ వివరించారు. కాగా పాఠశాల విద్యాశాఖకు సంబంధంలేని కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను విద్యాశాఖ అనుమతిలేకుండా భాగస్వాములను చేయరాదంటూ అన్ని జిల్లాల కలెక్టర్లకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సూచనలు జారీచేశారు.

దాతల సహకారం అభినందనీయం



శ్మశానవాటికను ప్రారంభిస్తున్న మంత్రి సారథి, ఎమ్మెల్యే కామినేని

కలిదిండి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎన్నారై ముందుకు రావటం అభినందనీయమని మంత్రి పార్థసారథి అన్నారు. సోమవారం కలిదిండిలో ఎన్నారై దొంతుబోయిన లెనిన్ రూ. కోటితో నిర్మించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జన్మభూమి స్ఫూర్తితో గ్రామాల్లో అభివృద్ధి పనులను చేయటానికి ఎన్నారైలు ముందుకు రావాలన్నారు. కలిదిండి కాలనీలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. కాలనీకి వెళ్లే రహదారి, వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎన్నారై దొంతుబోయిన లెనిన్ దంపతులను మంత్రి ప్రార్థసారథి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. పి-4 వినూత్న కార్యక్రమంపై దేశమంతా మన రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో 15 లక్షలు, ఏలూరు జిల్లాలో 75 వేలు బంగారు కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారు దిగువ తరగతి వారికి చేయూతనివ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, మాజీ జడ్పీటీసీ నున్న రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షులు జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాస్, డీసీ చైర్మన్లు ముద్దం భోగేశ్వరరావు, పేటేటి సత్యనారాయణ, సర్పంచ్ మారుతి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో వసతులు మెరుగుపరచాలని ధర్నా



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నూజివీడు, జూలై 28(ఆంధ్రజ్యోతి): జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకుడు చలసాని వెంకట రామారావు అధికారులను డిమాండ్ చేశారు. నూజివీడు పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో అధ్వానంగా ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కాలనీలో గత నాలుగేళ్ళుగా కనీస వసతులు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఖాళీ స్థలాల్లో చెట్లు పెరిగి విషసర్పాలు గృహాల్లోకి వస్తున్నాయన్నారు. అలాగే కాలనీ పక్కనే మద్యం దుకాణం నిర్వహణ వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మద్యం దుకాణాన్ని తొలగించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, నాయకులు పగిడయ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

ఈదర పీహెచ్‌సీని పరిశీలించిన కేంద్ర బృందం



ఈదర పీహెచ్‌సీని సందర్శించిన ప్రపంచ ఆరోగ్య కేంద్ర బృందం

ఆగిరిపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆరోగ్య కేంద్రం బృందం, ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ ఆధ్వర్యంలో ఈదర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సోమవారం కొత్త ఈదర, సీతారాంపురం గ్రామాల్లో గుండె జబ్బులు, డయాబెటిస్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు వంటి నాన్-కమ్యూనికేబుల్ డీసీజెస్‌పై సర్వే నిర్వహించారు. డాక్టర్ సయ్యద్ ఇమ్రాన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టెక్నికల్ అడ్వైజర్స్ డాక్టర్ ఆసిఫ్ జలాని, కేయుర్, డీహెచ్‌ఈవో లత, ఎంపీహెచ్‌ఈవో పేరయ్య, ఈదర పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. సునంద కుమారి పాల్గొన్నారు.

ఈ వంతెనకు ఏమైంది ?

(5వ పేజీ తరువాయి)

216 జాతీయ రహదారిపై చించినాడ బ్రిడ్జిపై నుంచి నరసాపురం మీదుగా రాకపోకలు సాగిస్తాయి. చించినాడ నుంచి భీమవరం మండలం లోసరి వరకు రేయింబవళ్లు వాహనాల రద్దీ కనిపించేది. వందలాది వాహనాల రాకపోకలతో చిరు వ్యాపారులకు ఉపాధి లభించేది. మూడు రోజుల నుంచి భారీ వాహనాలకు మినహా బైక్‌లు, ఆటోలు, కార్లు వంటి చిన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. పశ్చిమ నుంచి కోనసీమ జిల్లాల మధ్య భారీ వాహనాలను రావులపాలెం మీదుగా మళ్లించారు. కోనసీమ జిల్లా నుంచి భీమవరం, నరసాపురం కాలేజీలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో మాదిరి భారీ వాహనాలు విజయవాడ మీదుగా తరలి వెళుతున్నాయి. కొన్ని నరసాపురం, రావులపాలెం మీదుగా వెళుతున్నాయి. వాహనాలకు ఒక్కసారిగా బ్రేక్ పడడంతో రోడ్లన్నీ వెలవెలబోతున్నాయి.

మరమ్మతు పనులకు 3 నెలలు..!

మచిలీపట్నంలోని 216 జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షణలో సుమారు రూ.5 కోట్ల అంచనాతో మరమ్మతు పనులు చేపట్టారు. మూడు నెలలపాటు జరిగే పనులు ప్రారంభదశలో భారీ వాహనాల రాకపోకలు నిలిపివేశారు. పూర్తిస్థాయి పనులు చేపట్టగానే మొత్తం రాకపోకలు నిలిపివేయనున్నారు. చించినాడ బ్రిడ్జి నిర్మాణానికి ముందుకు కోనసీమ ప్రాంతాలకు వెళ్లడానికి నరసాపురం, యలమంచిలి, దొడ్డిపట్ల, కోడేరు ప్రాంతాల్లో గోదావరిపై పడవలు దాటాల్సి వచ్చేది. వంతెన మరమ్మతు నేపథ్యంలో అదే పరిస్థితి పునరావృతమైంది.

అమ్మో.. ఆగస్టు!

(5వ పేజీ తరువాయి)

రాబట్టుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఆరు వేలకు పైగా దరఖాస్తులు అందాయి. వాటిల్లో 1,100 వరకు తిరస్కరణకు గురయ్యాయి. వీలైతే ఆగస్టులోనే దీనికి నాంది పలికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే పలుమార్లు జిల్లాస్థాయిలో సమీక్షలు పూర్తి చేశారు. మరోవైపు ఇప్పటికే పూర్తైన ఇళ్లను పేదలకు అప్పగించేందుకు రంగం సిద్ధమవుతోంది. జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా పక్కా ఇళ్ల మంజూరైతే గత ప్రభుత్వం తప్పిదాల కారణంగా వీటిలో 10 శాతం కూడా పూర్తి కాలేదు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలోనే అన్నీ కలిపి 35 వేల పైబడి పూర్తైనట్లైంది. దీనికితోడు టిడ్కో ఇళ్లకు మోక్షం ప్రసాదించాలని, అది కూడా ఆగస్టులోనే పూర్తి చేయాలనే ఇంతకు ముందు భావించారు. సాధ్యాసాధ్యాలను మరోసారి సమీక్షించి వీలైతే ఆగస్టులో లేదా దసరా నాటికి గృహ ప్రవేశాలకు అవకాశం ఇవ్వవచ్చని భావిస్తున్నారు. వీటితోపాటు భర్తను కోల్పోయి పింఛను కోసం ఎదురుచూస్తున్న వితంతువులకు పింఛన్ల మంజూరు, ఇంకా జమ కాని తల్లికి వందనం సొమ్ముల కోసం ఎదురు చూస్తున్న అర్హులకు సొమ్ములు జమ చేయడం వంటివి ఆగస్టులోనే కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజారాణి

నూతన భవనంలో వైద్యసేవలు

నూజివీడు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఏరియా ఆసుపత్రి ఆవరణలో గల నూతన భవనంలో వైద్యసేవలు అందించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజారాణి తెలిపారు. అన్ని విభాగాలకు చెందిన వైద్యులు, మందులు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇకపై నూజివీడు పరిసర ప్రాంత ప్రజలు ఎలాంటి వైద్య సేవలనైనా నూతన భవనంలో పొందవచ్చునని తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. ఎలాంటి అత్యవసర వైద్య సేవలైన అందిం చేందుకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా రని తెలిపారు. ఆర్‌ఎంవో డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

184 మందికి ప్రవేశాలు

నూజివీడు టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): నూజివీడులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలో మిగిలిన ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సీట్లకు గాను మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. మొత్తం 325 మందికి కాల్ లెటర్లు పంపగా 196 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 60 మంది, బాలికలు 124 మంది ప్రవేశాలను పొందినట్టు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. చివరి విడత కౌన్సెలింగ్‌ను ఈ నెల 30న నిర్వహిస్తామని, దీనికి సంబంధించిన కాల్ లెటర్లు విద్యార్థులకు ఇప్పటికే పంపినట్టు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్. అమరేంద్రకుమార్ తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బాలాజీ, క్యాంపస్ ఏవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ విరాళం

ముదినేపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో రాజధాని నిర్మాణానికి విరాళాలివ్వాలన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి పిలుపునకు గుడివాడ బార్ అసోసియేషన్ స్పందించింది. అసోసియేషన్ సభ్యులైన 23 మంది న్యాయవాదులు రూ.3668 సోమవారం ఏపీసీఆర్‌డీఏ బ్యాంక్ అకౌంట్‌కు పంపించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ముదినేపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని ముదినేపల్లి ఎంఈవో-2 కె.నరేష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని తూర్పుపాకల, అప్పారావుపేట ప్రాథమిక పాఠశాలల్లో ఆయన మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. మెనూ అమలులో పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఎం, వంట ఏజెన్సీలకు సూచించారు. వంట చేసే ప్రదేశం వద్ద పరిశుభ్రతను పాటించాలన్నారు. అప్పారావు పేటలో శిథిల పాఠశాల భవనాన్ని పరిశీలించారు. వర్షం కురిస్తే భవనం స్లాబు నుంచి నీరు వస్తుండటంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

మండవల్లి: విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సర్పంచ్ మెండా ఝాన్సీ సురేష్‌బాబు తెలిపారు. మండవల్లి ఎంపీపీ-2 స్కూలులో మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు మెనూ ప్రకారం చక్కటి పౌష్టికాహారం అందించాలని పేర్కొన్నారు. భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఎం నిర్మల, ఉపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

సొసైటీగా ఏర్పాటు చేయండి

ముసునూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ముసునూరులోని దేవర చెరువు, నల్ల చెరువులను చేపల పెంపకానికి సొసైటీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం చేపల వృత్తిదారులు తహసీల్దార్ ప్రశాంతికి వినతిపత్రం ఇచ్చారు. ఈ రెండు చెరువుల్లో 2014 నుంచి ఎస్సీ, బీసీ, ఎస్టీలు సుమారు 33 మంది చేపల వేటతో జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రస్తుతం కొంత మంది ఆయకట్టుదారులు చెరువు భూమిని ఆక్రమించుకుంటున్నారని, ఈ చెరువులకు పంచాయతీ ఆధ్వర్యంలో పాటలు నిర్వహిస్తామంటున్నారని ఆరో పించారు. ఈ రెండు చెరువులపై సొసైటీగా తమ సంఘాన్ని చేర్చి 33 మంది సభ్యులకు మత్స్యశాఖలో సభ్యత్వం చేర్పించవలసిందిగా వారు తహసీల్దార్‌ను కోరారు.

పాముకాటుతో మహిళ మృతి



తెరేజమ్మ (ఫైల్)

చాట్రాయి, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చనుబండలో సోమవారం పచ్చిగోళ్ళ చిన్న తెరేజమ్మ (42) అనే వివాహిత పాముకాటుతో మృతి చెందింది. విస్సన్నపేట మండలం కొర్లమండకు చెందిన తెరేజమ్మ భర్తతో విభేదాల కారణంగా కుమారుడితో కలిసి చనుబండలో అద్దెకుంటోంది. కుమారుడు చనుబండ హైస్కూల్‌లో టెన్త్ చదువుతున్నాడు. సోమవారం ఉదయం అద్దె ఇంటి వద్దే తెరేజమ్మను పాము కాటు వేయటంతో విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా ఆమె మృతి చెందినట్లు వీఆర్వో శోభనబాబు తెలిపారు.

కాల్వ ఒడ్డునే పోస్టుమార్టం

ముదినేపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పోల్‌రాజ్ ప్రధాన పంట కాల్వలో ముదినేపల్లి మండలం దాకరం గ్రామం వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకు వచ్చిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మృతదేహాన్ని సోమవారం ఉదయం ఒడ్డుకు చేర్చి గుడివాడ ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ లారా పోస్టుమార్టం నిర్వహించారు. ఉబ్బిపోయిన ఆ మృతదేహాన్ని గుడివాడ ఆసుపత్రికి తరలించే అవకాశం లేకపోవటంతో కాల్వ ఒడ్డునే పోస్టుమార్టం నిర్వహించారు. వీఆర్వో సంజీవరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్‌ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.